
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 23 | విశాఖపట్నం | శుక్రవారం 30 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

# 4-పి ఫార్ములాకు సూరత్ ఉదాహరణ..

## సూరత్‌లో అడుగు పెట్టని రాష్ట్రం ఉండదన్న ప్రధాని మోదీ..



గుజరాత్, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. సూరత్ చేరుకున్న ప్రధాని మోదీకి భారీ ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. సూరత్ చేరుకున్న ప్రధాని మోదీ ముందుగా మొత్తం రూ. 3400 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సమయంలో ప్రధాని మోదీ సూరత్ అభివృద్ధి నమూనాను ప్రశంసించారు. ఐకమత్యానికి, ప్రజల భాగస్వామ్యానికి సూరత్ నగరం అద్భుతమైన ఉదాహరణ అని ప్రధాని మోదీ అన్నారు. సూరత్ గడ్డపై ఆధారపడిని రాష్ట్రాలు భారతదేశంలో ఉండవన్నారు. శ్రమను గౌరవించే నగరం సూరత్ అని అన్నారు.

**ప్రధాని మోదీ నోట 4-పి మంత్రం**

సూరత్‌లో జరిగిన బహిరంగ సభలో 4పీ ఫార్ములా గురించి చెప్పారు. ఈ శతాబ్దపు తొలి దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 3-పి ఫార్ములా అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ గురించి చర్చ జరిగుతుందన్నారు. అయితే తాను మాత్రం సూరత్‌ను 4-పికి ఉదాహరణ అని చూపిస్తానని అన్నారు. 4-పీ అంటే పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ అని కొత్త ఫార్ములను సూచించారు. ఈ ఫార్ములాకు సూరత్ మోడల్ అని ప్రశంసించారు.

**సూరత్ ప్రజలు నేను చెప్పినట్టే చేశారు:**

ఈ రోజు సూరత్ ప్రజలందరూ అలా చేసి చూపించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు సూరత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా ఉన్నందుకు తాను సంతోషిస్తున్నాని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'అంటు వ్యాధులు, వరద సమస్యల గురించి సూరత్ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. సూరత్ సిటీ బ్రాండింగ్‌కి వెళితే.. ప్రతి రంగం, ప్రతి కంపెనీ ఆటోమేటిక్‌గా బ్రాండింగ్ అవుతాయని నేను ఇక్కడి వ్యాపారులకు చాలా సార్లు చెప్పాను అని ప్రధాని అన్నారు. (మిగతా 2లో..)

## అక్టోబర్ 2,3 వ తేదీలలో ...

# పార్స్ విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం

### గూడూరి సీతామహాలక్ష్మి ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజన రాజ్యాధికారం కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బహుజనులలను ఏకతాటి పైకి తెస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అక్టోబర్ 2న నిర్వహస్తున్న వినూత్న కార్యక్రమం విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం,షాడో కేబినెట్ లకు బహుజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎపి పార్స్ ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి. ఈ విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశంలో పలు అంశాలు చర్చించబోతున్నట్లు, షాడో కేబినెట్ లో పార్స్ ఆధ్వర్యంలో బహుజన మహనీయుల లోగోతో పోస్టల్ స్టాంప్ ను పెద్దల ద్వారా విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆ కార్యక్రమంలో ముఖ్యంగా చర్చించనున్న అంశాలు

1.మన పార్టీకి ఏ పేరు ఉండాలి,2. మెంబర్షిప్ ఎలా చేయాలి, 3.మనం గెలవాలంటే మీడియా ని ,సోషల్ మీడియాని ,ఎలా మనం సమకూర్చుకోవాలి, 4.షాడో క్యాబినెట్ ఏర్పాటుచేసి విధివిధానాల గురించి చర్చించడం 5.పోటీ చేసే వారికి రాజకీయ ట్రైనింగ్ గురించి చర్చించడం. లాంటి వాటిని చర్చించనున్నట్లు ఇంకా చర్చించాల్సిన అంశాలు ఏవైనా ఉంటే ముందుగా తనకు తెలియజేయాలని ఆమె కోరారు. షాడో కేబినెట్ లో పాల్గొనే కేబినెట్ స్థాయి మంత్రులు (25) (మిగతా 2లో..)

# ఉపాధి హామీ కనీస వేతనం రూ.240లు అందాలి: జగన్



తాడేపల్లి:ఉపాధి హామీ కింద కనీస వేతనం రూ.240లు అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. స్పందనపై తాడేపల్లిలో నిర్వహించిన సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ నెల రోజుల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రాధాన్యత పనులు చేయాలన్నారు. ఎస్ డీజీ లక్ష్యాలే కలెక్టర్ల పనితీరుకు ప్రామాణికమన్నారు. 2022 డిసెంబర్ నాటికి 5లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలన్నారు. 3.5లక్షల జగనన్న కాలనీలు, 1.5లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఫిర్యాదుల పరిష్కారానికి ఫీల్డ్ విజిట్ తప్పనిసరని అన్నారు.

**డిసెంబర్ నాటికి 5 లక్షల ఇళ్ళు పూర్తి చేయాలి**

నెలరోజుల్లో ప్రాధాన్యత ప్రకారం పనులు మొదలుపెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్ష చేపట్టారు. అక్టోబర్ 25న సచివాలయాల్లో ఈ-క్రాపింగ్ జాబితాలను ప్రదర్శించాలని సూచించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి స్పందన కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులకు పలు అంశాలపై సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం కింద కనీసం వేతనం రూ.240 అందేలా చూడాలని ఆదేశించారు. డిసెంబర్ 21 నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, జగనన్న కాలనీల్లో 3.5 లక్షలు, 1.5 లక్షల టిడ్కో ఇళు పూర్తిచేయాలన్నారు. కొత్తగా అర్హులైన లబ్ధిదారులకు ఫేస్-3 కింద డిసెంబర్‌లో ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఎస్‌డీజీ(స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు) సాధన ఆధారంగా కలెక్టర్లకు మార్కులు ఉంటాయని, ఎస్‌డీజీ లక్ష్యాలే కలెక్టర్ల పనితీరుకు ప్రమాణమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. స్పందనలో వస్తున్న ఫిర్యాదులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించడంతో పాటు జాతీయ రహదారులకు కావాల్సిన భూసేకరణ, వైఎస్సార్ అర్బన్-విలేజ్ క్లినిక్స్ పై సీఎం జగన్ అధికారులకు సూచనలు చేశారు సీఎం జగన్.

## అస్సాంలో పడవబోల్తా ..
## విద్యార్థులు సహా పలువురు గల్లంతు



గువహటి : అసాంలోని ధుబ్రి జిల్లాలో పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో విద్యార్థులు సహా పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. బ్రహ్మపుత్ర నదిలో ప్రయాణికులతో వెళ్తున్న పడవ గురువారం మధ్యాహ్నం బోల్తా పడడంతో ప్రభుత్వ అధికారి, పాఠశాల విద్యార్థులు సహా పలువురు గల్లంతయ్యారు. ఆ సమయంలో పడవలో సుమారు 100 మంది దాకా ప్రయాణికులు ఉన్నారని, 10 మోటార్ సైకిళ్లను అందులో ఎక్కించారని స్థానికులు పేర్కొన్నారు. వాటి బరువుకు అది మునిగి ఉంటుందని స్థానికులు వెల్లడిస్తున్నారు. ధుబ్రి పట్టణానికి 3 కి.మీ దూరంలో ఉన్న అడబారి వద్ద బ్రిడ్జి పోస్ట్‌ను ఢీకొని భాషాని వెళున్న పడవ బోల్తా పడిందని, ఇప్పటి వరకు 15 మందిని రక్షించినట్లు అధికారి తెలిపారు. పడవలో చాలా మంది విద్యార్థులు ఉన్నారని, ఎవరినీ రక్షించలేదని చెప్పారు.



## అబార్షన్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ:అబార్షన్స్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. అవాంఛిత గర్భాన్ని తొలగించుకునేందుకు మహిళ వైవాహిక స్థితిని ప్రమాణికంగా పరిగణించలేమని తెలిపింది. పెళ్లితో సంబంధం లేకుండా అబార్షన్ చేయించుకునే హక్కు మహిళకు ఉందని తెలిపింది. పెళ్లి కాని మహిళలు కూడా అబార్షన్ చేయించుకోవచ్చని పేర్కొంది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) కేసులో సుప్రీంకోర్టు గురువారం ఈ విధంగా వ్యాఖ్యానించింది. అదే విధంగా భర్త బలవంతం చేసినా అది అత్యాచారమే అవుతుందని సుప్రీం తీర్పునిచ్చింది. వైవాహిక అత్యాచారం నేరంగా పరిగణించాలన్న సుప్రీంకోర్టు.. దాని ద్వారా కలిగే గర్భాన్ని కూడా అబార్షన్ చేసుకునే అధికారం మహిళలకు ఉందని తెలిపింది. గర్భం దాల్చిన 24 వారాల వరకు ఎంటీసీ చట్టం ప్రకారం అబార్షన్‌కు అనుమతినిచ్చింది. ప్రతి భారతీయ మహిళ తనకు నచ్చినది ఎంచుకునే హక్కు ఉందని, కేవలం వివాహిత స్త్రీలే శృంగారం చేయాలని నిబంధన ఏమీ లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# పోటీ చేయడం లేదు..

## సోనియాను కలిసిన తర్వాత ప్రకటించిన అశోక్ గెహ్లాట్..



ఢిల్లీ:రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కీలక ప్రకటక చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయడం లేదని తేల్చి చెప్పారు. సోనియాగాంధీతో భేటీ తర్వాత ఆయన ఈ నిర్ణయం ప్రకటించారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు చర్చించారు. సోనియాతో భేటీ ముగిసిన తరువాత ఆయన అధ్యక్ష పదవికి పోటీ చేస్తారా..? లేదా.. ? అన్న విషయంపై క్లారిటీ ఇచ్చారు. గెహ్లాట్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు ముందు పార్టీలో తలెత్తిన అంతర్గత సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. పార్టీకి అంతర్గత క్రమశిక్షణ ఉందని.. సోనియాజీ ఆధ్వర్యంలో పార్టీలో క్రమశిక్షణ ఉందన్నారు."నేను ముఖ్యమంత్రిగా కొనసాగాలనుకుంటున్నాను. సోనియాగాంధీకి క్షమాపణలు చెప్పాను. గత 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విధేయతతో పనిచేశాను. సోనియా గాంధీ ఆశీస్సులతో మూడోసారి సీఎం అయ్యాను." ఇదిలావుంటే మీడియా ప్రతినిధులు అడిగిన మరో ప్రశ్నకు ఆయన దాటవేసే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రిగా కొనసాగిస్తారా అని అడిగిన ప్రశ్నకు.." దీనిపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలన్నారు.అంతకుముందు, గెహ్లాట్‌కు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు పార్టీ హైకమాండ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సిఎల్‌పి) సమావేశాన్ని దాటవేసి, అసెంబ్లీ స్పీకర్ సిపి జోషికి తమ రాజీనామాలను సమర్పించారు. సిఎం పక్షాన ఉన్న శాసనసభ్యులు గళం వినిపించే ప్రయత్నం చేశారు.పైలట్ శిబిరంలో ఉన్న వారు ఈ గొడవపై ఇంతవరకు బహిరంగంగా స్పందించలేదు. గెహ్లాట్ విధేయులైన శాంతి ధరివాల్, మహేశ్ జోషి, ధర్మేంద్ర రాథోడ్‌లకు కాంగ్రెస్ మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది అధిష్టానం. సోనియా నివాసం బయట భారీ సంఖ్యలో అశోక్ గెహ్లాట్ మద్దతుదారులు చేరుకున్నారు. రాజస్థాన్ సీఎం పదవికి ఎట్టి పరిస్థితుల్లో కూడా గెహ్లాట్ రాజీనామా చేయవద్దని నినాదాలు చేశారు.

## జమ్ము కాశ్మీర్‌లో పేలుళ్లు.. బస్సుల్లోని ప్రయాణికులే టార్గెట్!



ఉదంపూర్:జమ్మూ కశ్మీర్‌లోని ఉదంపూర్‌లో రెండు చోట్ల పేలుళ్లు జరిగాయి. పాత బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సులో గురువారం తెల్లవారుజామున మరో మిస్టరీ పేలుడు సంభవించింది. గత 8 గంటల్లో ఇలాంటి పేలుడు సంభవించడం ఇది రెండోసారి. అయితే.. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎలాంటి గాయాలు, ప్రాణనష్టం జరగలేదు. పోలీసులు, ఇతర భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి.ఇక.. బుధవారం రాత్రి 10:45 గంటల సమయంలో డొమైల్ చౌక్ వద్ద బస్సులో అనుమానాస్పద పేలుడు సంభవించింది. ఇందులో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. గత రాత్రి పేలుడు జరిగిన ప్రాంతానికి కేవలం 4 కిలోమీటర్ల దూరంలో ఇవ్వాల రెండో పేలుడు జరిగింది.



# మహిళల ఆర్థిక పరిపుష్టికి వై.ఎస్.ఆర్ చేయూత పథకం



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామమం నందు నిర్వహించిన వైఎస్ఆర్ చేయూత ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధి దారులకు నమూనా చెక్కును అందజేశారు..ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మన దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృతంలో అమలవుతున్నా యన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడి కంటి నుంచి కన్నీళ్లు కారకూడదు ప్రతి పేదవాడి మోములో చిరునవ్వు చూడాలి అన్న ఆకాంక్షతోనే జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు సుదీర్ఘ పాదయాత్ర చేయడంతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందన్నారు.ఆ సంక్షేమ పథకాలను ఒక క్యాలెండర్ రూపంలో తీసుకువచ్చి ఒక క్రమ పద్ధతిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ ఉచిత విద్యుత్ వంటి పథకాలను మాత్రమే కాకుండా ప్రభుత్వం పాఠశాల నాడు నేడు కార్యక్రమం ద్వారా మహర్దశ తీసుకువచ్చిన వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె తెలియజేశారూ.ప్రతి మహిళా తమ కుటుంబానికి యజమానురాలుగా ఉండాలని సంకల్పంతో మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలని ఉద్దేశంతోనే వైఎస్ఆర్ చేయుత పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు..అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయడమే గాక వడ్డీలు లేని రుణాలను వారికి అందించడం జరుగుతుందన్నారు..కుటుంబానికి ఆర్థిక పరిపుష్టి కోసం తన వంతు సాయంగా ప్రతి ఏడాది 18,750 చేయుత పథకం ద్వారా లబ్ధిదారుల అకౌంట్ లోకి నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే సంవత్సరం జనవరి నుండి వైయస్సార్ పెన్షన్ 2500 రూపాయల నుండి 2,750 పెంచి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు.ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియం తీసుకుని ఆర్థికంగా పూర్తిస్థాయిలో పరిపుష్టి చెందాలని పిల్లలను బాగా చదివించుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు..

## గుడివాడ బిజెపి ఆధ్వర్యంలో ప్రజాపూరు కార్యక్రమం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: గుడివాడ మార్కెట్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రచార జాత ద్వారా ప్రజలకు వివరించారు.గుడివాడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరు కార్యక్రమాన్ని గుడివాడ మార్కెట్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ కార్యక్రమ గుడివాడ నియోజకవర్గం ఇంచార్జ్ వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మరియు రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచార జత ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ బిజెపి ఇన్చార్జ్ పల్లపోతు మురళి మోహన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేమూరి సుధాకర్, కృష్ణాజిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పిల్లి మురళి, కృష్ణాజిల్లా యువమోర్చా కార్యదర్శి కొత్త కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ఉత్పత్తుల ధరలు తగ్గకపోవడంతో సిపిఎం నాయకులు ఆవేదన



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసరాలు కొనలేక ప్రజానీకం తీవ్ర కష్టాలు పడుతున్నారని సిపిఎం పార్టీ నాయకులు ఆర్ సి పి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆర్ సి పి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆకాశాన్నంటిన పెట్రోల్ , డీజిల్ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆర్ సి పి రెడ్డి మండిపడ్డారు. పెట్రోల్ ఉత్పత్తుల ప్రభావం నిత్యావసరాలపై పడటంతో అవి ఆకాశాన్నంటాయని ఆర్ సి పి రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి పెట్రోల్ ఉత్పత్తి ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రేపానికొండ, ఐద్వా కార్యదర్శి రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఐ ఐ టి లో అడ్మిషన్ సాధించిన విఠంరాజుపల్లి బాలిక కొమ్మతోటి మరియమ్మ



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి ):వినుకొండ మండలం లో ని విఠంరాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మతోటి మరియమ్మ 10 వ తరగతి ఫలితాలలో 557 మార్కులు సాధించి ఐ ఐ ఐ టి లో ఒంగోలు లో అడ్మిషన్ సాధించింది. సీటు సాధించిన బాలికను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## 4-పి ఫార్ములాకు సూరత్ ఉదాహరణ..

(మొదటి పేజీ తరువాయి)

.'డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, సూరత్‌లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల నిర్మాణం, ఇతర సౌకర్యాలు కూడా అందించబడుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఇప్పటివరకు దేశంలో సుమారు 4 కోట్ల మంది పేదలకు ఉచిత వైద్యం పొందారు. సూరత్ వస్త్ర, వజ్రాల వ్యాపారం దేశవ్యాప్తంగా అనేక కుటుంబాల జీవితాలను నిలబెట్టింది. 'డ్రీమ్ సిటీ' ప్రాజెక్ట్ పూర్తయినప్పుడు, సూరత్ ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన, అత్యంత సౌకర్యవంతమైన డైమండ్ ట్రేడింగ్ హబ్‌గా అభివృద్ధి చెందబోతోంది.

## అక్టోబర్ 2,3 వ తేదీలలో ...

# పార్స్ విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

వారికి సహాయ మంత్రులు ( 25)గా పాల్గొనే వారు మొత్తం 50 మంది వెంటనే ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు..గత రెండు మాక్ అసెంబ్లీ ల నందు మంత్రులుగా పోర్ట్ ఫోలియో నిర్వహించిన వారు,సీనియర్ నాయకులు కేబినెట్ లో మంత్రులుగా బాధ్యత లు నిర్వహించినవారు,కొత్తగా వచ్చిన నాయకుల నుండి సహాయ మంత్రులతో షాడో కేబినెట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. పాల్గొనబోయే వారు తాము ఏ శాఖ నిర్వహించాలనుకుంటున్నది ముందుగానే తెలియపరచాలన్నారు.ప్రతీ ఒక్క మంత్రి,సహాయ మంత్రి తాను నిర్వహించబోయే శాఖ పట్ల పూర్తి అవగాహన తో రావాలని అందుకు తగు విధంగా ఎక్సర్సైజ్ చేసి( ప్రిపేర్ అయ్యి) రావాలని ఆమె పేర్కొన్నారు.2,3 తేదీలలో విజయవాడలో జరుగనున్న పార్స్ రాష్ట్ర స్థాయి సదస్సు, షాడో క్యాబినెట్ కార్యక్రమానికి పార్స్ రాజకీయ విభాగం మరియు అనుబంధ విభాగాల్లో బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్న నాయకులు,క్రియ శీల కార్యకర్తలు తప్పని సరిగా హాజరు కావాలని సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొనబోయే వారు తమ వివరాలతోపాటు వారికి ఇష్టమైన పోర్ట్ పోలియో కూడా తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొనే వారు తాము మాత్రమే కాకుండా తమ ద్వారా నామినేట్ కాబడిన లీడర్ లు ఎంతమంది వస్తున్నారు అనే వివరాలు మెంబర్షిప్ వివరాలు కూడా తెలియపరచగలరన్నారు.రెండు రోజులుగా నిర్వహించబోయే ఈ షాడో క్యాబినెట్లో పాల్గొనేవారు మూడో తారీఖున కూడా ఉండటానికి సిద్ధపడి రావాల్సిందిగా తెలియజేశారు. పాల్గొనాలన్న ఆసక్తి ఉన్నవారు తక్షణమే ఆంధ్ర ప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి (o91 80088 40506), స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి .అప్పారావు ( o91 94401 37451) స్టేట్ కో-ఆర్డినేటర్ కె.రవికుమార్( o91 824-7480974)తమ వివరాలు తెలియజేయాలని ఆమె తెలిపారు.

## టాప్ గ్రేడ్ల ప్రారంభ ధర ప్రకటనకు మంచి ఆదరణ




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 28 , : ఈ నెల మొదట్లో అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనంలో టాప్ 4 గ్రేడ్లకు ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటార్ ( టీకేఎం ) , ఈ రోజు మిగిలిన ఏడు గ్రేడ్ల అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనాల ధరలు ప్రకటించింది.ఈ సందర్భంగా టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ విభాగం అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ , " టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ తన ఆదర్శవంతమైన పనితీరు , అత్యుత్తమ క్లాస్ ఇంధన సామర్థ్యం , కనెక్టెడ్ కార్ ఫీచర్లతో భారతదేశ మొబిలిటీ అనుభవంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది . ఈ కొత్త వాహనాలకు లభించిన అద్భుతమైన స్పందన నిజంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది . టాప్ గ్రేడ్ల ప్రారంభ ధర ప్రకటనకు మంచి ఆదరణ లభించింది . ఇప్పుడు మిగిలిన ఏడు గ్రేడ్ల ధరలను కూడా ఉత్సాహంగా స్వాగతిస్తారని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము " అని తెలిపారు . భారతీయ కారు కొనుగోలు దార్లు www.toyotabharat.com/online-booking/ ఆన్ లైన్ లో తమ బుకింగ్ లు చేసుకోవచ్చు . లేదా వారికి దగ్గరలో ఉన్న టయోటా డీలర్లను కూడా సందర్శించవచ్చు . మరిన్ని వివరాల కోసం , కస్టమర్లు www.toyotabharat.com కు లాగిన్ చేయవచ్చు .

## సుందరమ్మ సత్రం భూములపై సమగ్ర సర్వే జరిపించి, వేలం పాట నిర్వహించాలి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్



గోకవరం సెప్టెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: గోకవరం మండలం, రంప ఎర్రంపాలెం గ్రామంలోని సుందరమ్మ సత్రం భూముల పై సమగ్ర సర్వే జరిపించాలని,ఆ భూములను బహిరంగ వేలం పాట నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ పేటలో దళిత బలహీన వర్గాల ప్రజలు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.పీ .ఆర్ .సి .ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రంపఎర్రంపాలెం గ్రామంలో సుందరమ్మ సత్రం భూములను గ్రామానికి చెందిన సొంత భూములు కలిగిన పెత్తందారులు సంబంధిత అధికారులతో కుమ్మక్కై చాలా ఏండ్లుగా బహిరంగ వేలం పాటలు నిర్వహించకుండా కేవలం సంవత్సరానికి ఎకరానికి 2000 చొప్పున చిస్తూ చెల్లిస్తూ భారీ స్థాయిలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆదాయానికి గండి కొట్టి, నిబంధనలకు విరుద్ధంగా జీడి మామిడి, మామిడి, టేకు వంటి తోటలు నాటి కోట్లాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు.గత కొన్ని సంవత్సరాలుగా రంప ఎర్రం పాలెం గ్రామం దళిత, బలహీన వర్గాల ప్రజలు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడుతుండగా నేడు (29.9.2022)ఎండోమెంట్ డిపార్ట్మెంట్ డిసి కి సంబంధిత అధికారులు ఆ భూములను పరిశీలన చేశారని,నెల రోజులలో వేలంపాటలు నిర్వహిస్తామని చెప్పారని. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా ఆ భూములపై సమగ్ర సర్వే జరిపించి, అన్యాక్రాంతమైన భూములను వెలికి తీసి, బహిరంగ వేలం పాట నిర్వహించాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని మోసగించి, నిబంధనలకు విరుద్ధంగా భూములను కబ్జాలో ఉంచుకున్న వారిని తొలగించి,సమగ్ర విచారణ జరిపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు,గౌరవ అధ్యక్షులు బాదంపూడి బాబురావు,రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు,జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, కోశాధికారి డాన్ శీను, డివిజన్ ప్రధాన కార్యదర్శి డి.సురేష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు వడ్లమూరి మంగాదేవి, గ్రామ కమిటీ నాయకులు గోలు ముసలయ్య,నక్క శ్రీకాంత్,చింతపల్లి ముసలయ్య, అర్జున్ తదితరులు నాయకత్వం వహించారు.

## మన్యం వీరుడు అల్లూరి గ్రామానికి తెలుగు టైటాన్స్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :పద్మనాభ మండలంలో ఈరోజు పాండ్రంగి పంచాయితీ కి తెలుగు టైటాన్స్ కబడ్డీ ప్లేయర్స్ విచ్చేసి వీరు ముందుగా అమ్మవారు జట్లమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం అల్లూరి సీతారామరాజు స్వగృహానికి మరియు విగ్రహం వద్దకు వెళ్ళిరు వివరాల్లోకెళ్తే గురువారం మధ్యాహ్నం 12:30 కు పాండ్రంగి గ్రామానికి తెలుగు టైటాన్స్ కబడ్డీ ప్లేయర్సకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు గ్రామంలో ఉన్న క్రీడా అభిమానులు గ్రామ ప్రజలు నాయకులు స్వాగతం పలుకగా అనంతరం అమ్మవారు జట్లమ్మ తల్లి గుడి వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తరువాత అల్లూరి సీతారామరాజు స్వగృహానికి వెళ్లి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి గ్రామానికి విచ్చేసిన కబాడీ ప్లేయర్స్ ను నాయకులు స్థానిక ఎంపీపీ కే రాంబాబు పిఎసిఎస్ చైర్మన్ అంజూర్ అప్పారావు ఎక్స్ చైర్మన్ ఆర్ఎస్ దేవుడి బాబు అప్పలనాయుడు నారాయణప్పుడు తదితరులు క్రీడాకారులను సాలువలు కప్పి సన్మానించారు మన రాష్ట్రం పద్మనాభ మండలం నుంచి ప్రో కబడ్డీ లిగ్ కు ఎంపిక కాబడిన బర్ల రామకృష్ణ మహారాష్ట్ర నుంచి నుంచి సిద్ధార్థ దేశాయ్ హిమాచల్ ప్రదేశ్ నుంచి విశాల్ భరద్వాజ్ తెలుగు టైటాన్స్ సీఈఓ త్రినాధ్ రెడ్డి ప్రముఖ క్రీడాకారులు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేశారు అక్టోబర్ ఏడో తారీఖు నుండి జరగబోవు తొమ్మిదో సీజన్ ప్రో కబడ్డీ లీగ్ తెలుగు టైటాన్స్ తరఫునుంచి ఆడుతామని వీరందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ మన రాష్ట్రం తరఫున మన జిల్లా తరఫున మన మండలం నుంచి ఒక మారుమూల గ్రామం నుంచి బర్ల రామకృష్ణ ప్రో కబడ్డీ లీక్ కు ఎంపిక కావడం మనకు చాలా గర్వకారణమని అన్నారు అప్పారావు మాట్లాడుతూ ప్రో కబడ్డీ టీం మన గ్రామానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని వీళ్ళని ఆదర్శంగా తీసుకుని మన ప్రాంతం నుంచి మరికొంతమంది మంచి ఆటగాళ్లుగా తయారవ్వాలని అల్లూరి సీతారామరాజు పుట్టిన ప్రాంతం నుంచి రామకృష్ణ ప్రో కబడ్డీ లీగ్ ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు

## ఏస్ ట్రాక్టర్ షైన్ శ్రేణి కోసం ఏషియన్ పెయింట్స్ నూతన ప్రచారం




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అందుబాటు ధరల్లోనే లభ్యమయ్యే తన ట్రాక్టర్ షైన్, ఏస్ షైన్ లకు సంబంధించి నూతన ప్రచార కార్యక్రమంపై ఏషియన్ పెయింట్స్ వెలుగులు ప్రసరిస్తోంది. ఈ పెయింట్లు వినియోగదారులకు దీర్ఘకాలం పాటు మెరుపును సహేతుక ధరకే అందిస్తాయి. ఇళ్లు కనిపించే తీరును మార్చి వేసే ఈ పెయింట్లు మూడేళ్ల పనితీరు వారంటీతో లభ్యమవుతాయి. ఇంటికి విలాసవంతమైన లుక్ ను కూడా అందిస్తాయి. ఒగ్గివీ ఇండియాచే రూపకల్పన చేయబడిన ఈ టీవీసీ ప్రత్యేకించి దక్షిణ భారతదేశ మార్కెట్ కోసం రూపొందించబడిన మిస్టర్ బాలా స్టోరీలో ప్రముఖ నటుడు, కమెడియన్ బడవ గోపి ప్రధాన పాత్రను పోషించారు. ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ అమిత్ సింగ్లే ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ ట్రాక్టర్, ఏస్ షైన్ లతో ప్రతీ ఇంటి యజమాని కూడా తమ ఇంటి గోడలకు ఎక్కువ ఖర్చు పెట్టకుండానే, మరింత మెరుపును జోడించవచ్చని అన్నారు.

## మహిళా సాధికారత కోసం కృషి చేస్తూ, అక్క చెల్లెమ్మల ఆర్థిక అభ్యున్నతికి కృషి





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 29: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ అన్నారు. వైయస్సార్ చేయూత పథకం మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని చేయూత పథక లబ్ధిదారులకు మూడోవిడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని గుడివాడ కైకాల కళామందిర్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణ పరిధిలోని 4వేల 622 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 66 లక్షల 62 వేల,5వందల మూడవ విడత చేయూత నగదు చెక్కును శశి భూషణ్ విడుదల చేశారు.పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు పేద, మధ్యతరగతి వర్గాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు నూరు శాతం విజయవంతం అవుతున్నాయని పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. ప్రజా శ్రేయస్సుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పేద మధ్యతరగతి వర్గాల సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని దుక్కిపాటి శశిభూషణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, సేవా తత్పరులు కొండపల్లి కుమార్ రెడ్డి, పట్టణంలోని చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉద్యమ సారథి సమసమాజస్థాపకుడు సీ.పవన మూర్తి



భీమిలి ప్రజాపాలన ప్రతినిది:ఉద్యమ సారథి సమసమాజ స్థాపకుడు శ్రీమాన్ శ్రీ సీ.పవన మూర్తి గారి నీ బుద్ధ విహార మల్కాపురం మరియు జై భీమ్ యూత్ వైజాగ్ వారు అయినను సాళువ పుష్ప గుచల తో సత్కరించి అయన చేసిన సేవలు కొనియాడారు బుద్ధ విహార ఆర్గనైజర్ సెక్రటరీ పెయ్యిల సిద్ధార్థ మాట్లాడుతూ ఉత్తేజపరచే ఉపన్యాసకుడుపావనమూర్తి గారు వృత్తి రీత్యా ఉపాధ్యాయుడుగా పనిచేయుటవలన మంచి వక్తగా తయారయ్యారు. ఆయన తన ప్రజ్ఞావతన ఉపన్యాసాలతో ప్రజలను ఉత్తేజపరుస్తు . ఇతర రాష్ట్రాలైన నాగపూర్, ఖరగ్పూర్, ముంబాయి, బెంగుళూరు లాంటి నగరాలలో ఆయన ఆంగ్లోపన్యాసాలు విని ముగ్ధులయ్యారు. తన 80 సంవత్సరముల వయస్సులో కూడా అతిఉత్సాహంగా ఉపన్యసిస్తు ఉండేవారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి, బౌద్ధమహాసభలు చాలా ఘనంగా నిర్వహించేవరు.దేశంలో అగ్రవర్ణాలు, దళితులపై ఎక్కడ దాడులు, మారణహోమాలు ఉదాహరణ కారంచేడు, నీరుకొండ, చుండూరు, బెల్చి మున్నగు ప్రదేశములలో : దళితులపై జరిగిన సంఘటనలపై పావనమూర్తి గారు స్పందించి, వేలాదిమంది దళితులను సమీకరించి నల్ల బ్యాడ్జీలు ధరింపజేసి తీవ్రనిరసనలతో కూడిన ఊరేగింపులు జరిపి సభలు నిర్వహించి దళితులను ఉత్తేజపరీచీ తదనంతరం, టెలిగ్రాములు, వినతి పత్రములు ద్వారా దోషులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేసేవారు. పావనమూర్తిగారు రాష్ట్రంలో పలుప్రాంతములు, ఇతర - రాష్ట్రములోని కొన్ని ముఖ్య నగరములను సందర్శించి, షెడ్యూల్డ్ కులాలలో వున్న ఉపకులాలను సమైక్య పరచుటకు కొన్ని ప్రయత్నాలు చేసి సఫలులైనారు. కావున. దళితులు పావనమూర్తి గారిని అనుసరిస్తూ అంబేద్కర్ మూల సిద్ధాంతమైన కులనిర్మూలనకు, బౌద్ధధర్మ వ్యాప్తికి తమ వంతు కృషి చేయాలని అంబేద్కర్ ఆశయ సాఫల్యత కోసం, బౌద్ధధమ్మవిస్తరణ కోసం, ప్రచురించబడిన జై భీమ్, ప్రజాబంధు, దళితజ్యోతి, రిపబ్లికన్ జ్యోతి, ధమ్మప్రభ, మహానాగ వంటి పత్రికలకు ఆర్థికంగా సహకరించే వారు.ఆయన శిష్యులు గా సవెర గారు ప్రముఖ రచయిత, జన చైతన్య మండలి వ్యవస్థ పకులు పెయ్యిల పావన ప్రసాద్ గారు, మల్లయం రాజు గారు అనీ చేపవచ్చు.అంబేద్కర్ బుద్ధ విహార, బుద్ధ విహార (సిద్ధార్థ నిలయం)మల్కాపురం స్థాపనకు ,అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపకులు పవన మూర్తి గారు అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి తన సహధర్మచారిణినే గాక, తమ సంతానాన్ని కూడ అదే ఒరవడిలో తీర్చిదిద్దిరు అనీ చెప్పుటలో అతిశయోక్తి లేదు.నేటికీ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(వైజాగ్) ప్రెసిడెంట్ గా కొనాగుతునారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార కమిటీ వారు కాశీ చలం,దున్న భీమా రావు, టీ. చైతన్య,కాకర రాజు,భింబిసర,సునీత ,జై భీమ్ యూత్ కమిటీ వారు గుడాల బాబురావు, తంతటీ సంపత్, సాయి వికాస్ మద్రి, బ్లూ ఆర్మీ జై భీమ్ చంద్ర పాల్గొన్నారు

### ఎస్ వి యు నాన్ టీచింగ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన బాడీ ఎన్నిక...



తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన బాడీని బుధవారం ఏకీగ్రవం గాఎన్నుకోవడం జరిగింది. గతంలో ఉన్న బాడీ మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నూతన బాడి ఎన్నుకోవడం జరిగింది . అధ్యక్షులుగా శ్రీనివాస్ రావు అసిస్టెంట్ ఇంజనీర్, జనరల్ సెక్రటరీగా సంగీతం సుబ్రమణ్యం అసిస్టెంట్ ఇంజనీర్, ట్రెజరరీగా అంకాల మురళి, ఆదిశేషయ్య, ప్రశాంత్ బాబు, రవిశంకర్, వైస్ ప్రెసిడెంట్ లుగా, రాజేష్, దేవలా నాయక్ ,సురేష్ బాబు, దేవిక లు జాయింట్ సెక్రటరీగా, పద్మాభం ,మురుగయ్య, మునీంద్ర లు ఆర్గనైజింగ్ సెక్రటరీ గాను, అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నుకోవడం జరిగింది.

### ప్రభుత్వ న్యాయవాదిగా మరుపల్లి చిన్నయ్య పాత్రుడు నియామకం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :భీమునిపట్నం జూనియర్ సివిల్ జడ్జిల పరిధిలో ప్రభుత్వం తరఫున సివిల్ కేసులను వాదించుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆనందపురం మండలం పెద్దిపాలెం కు చెందిన న్యాయవాది మరుపిల్లి చిన్నయ్య పాత్రుడుని మూడు సంవత్సరాల కాలంనకు నియమించారు గతంలో భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాను మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవమున్న న్యాయవాది వీరి నియమాకమునాకు హర్షం తెలియజేస్తూ భీమిలి బార్ అసోసియేషన్ హాల్లో అసోసియేషన్ సభ్యులు చిన్నయ్య పాత్రుడునీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి సురేందర్ సింగ్ సెక్రటరీ పప్పు భరద్వాజ్ సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వరరావు, కరుణాకర్, మురళీకృష్ణ, వసంత ఇతర న్యాయవాద సభ్యులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ జయంతి వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :బ్యాంక్ కాలనీ వెల్డింగ్ షాప్ శ్రీ పోతల అప్పలరాజు (రాజు ) 'మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్', తాళ్ళవలస పిల్లలకు ఒక క్రేట్ తో సీతఫలాలు అందజేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ గారి పాత్ర గురించి, స్థాపించిన సంస్థలు, చేసిన యువ ప్రాయంలో ప్రాణ త్యాగం, రగిలించిన స్ఫూర్తి గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.పండ్లు తినగా వచ్చే ఉన్న విత్తనాలు mission green bheemili ఆధ్వర్యంలో జరిగే seedballs కార్యక్రమం కోసం ఉపయోగిస్తామని భీమిలి తీరంలో కొండ ప్రాంతాలలో ఇప్పటి వరకు 3 లక్షల పైగా విత్తనాలు చల్లమని వర్ష కాలంలో ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలు విద్యార్థుల చేత తరుచూ చేపిస్తుండం రేపటి యువతకు మంచి నడవడికను వారికి మనం నేర్పవచ్చు అని ఆయన పేర్కొన్నారు.

### సత్తెనపల్లి తాలూకా సెంటర్ పాత అన్న క్యాంటీన్ వద్ద కోడెల శివరాం అధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్




సత్తైనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదలు ఎక్కడ ఉంటే మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ వుంటుంది. డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట అధ్వర్యంలో ఇస్కాన్ సంస్థ సౌజన్యంతో కోడెల శివరాం నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా సత్తెనపల్లి తాలూకా సెంటర్ అన్న క్యాంటీన్ వద్ద మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఅన్న యన్,టి,ఆర్ ఆశయసాధన కోసం, నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో పాత అన్న క్యాంటీన్ వద్ద మొబైల్ అన్న క్యాంటీన్ లో కోడెల శివరాం ఉచితభోజనాలు వేర్పాటు చేశారునిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివరాం సేవలు అద్భుతం అని డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభివృద్ధి చేస్తే, కోడెల శివరాం అన్న యన్టీఆర్ పేరుతో పేదలకు అన్నదానం చేస్తున్నారని భోజనాలు చేసిన ప్రజలు శివరాం చల్లగా వుండాలని ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యమే కారణమా..? జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ఎక్కడా?

**ఐ టి డి బి ప్రెసిడెంట్ ఉంగరాల గణేష్**



గోకవరం సెప్టెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాల కాలం దాటిపోయిన ప్పటికీ జగ్గంపేట నియోజకవర్గం ఏ మూలన అభివృద్ధిని నోచుకోలేదని జగ్గంపేట నియోజకవర్గ ఐ టి డి పి ఛాంపియన్ ఉంగరాల గణేష్ తెలిపారు.ఒక్క రోడ్డు మరమ్మత్తు లేదు,ఇస్తానన్న ఇళ్ల స్థలం లేదు, పేదవాడికి ఇళ్ళు లేదని గణేష్ అన్నారు.గత ప్రభుత్వంలో జ్యోతుల నెహ్రూ మంజూరు చేయించిన అభివృద్ధి పనులు అన్నీ నిలిపివేయడం తప్ప జగ్గంపేట నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని తెలిపారు.రంపయర్రంపాలెం నుండి గోకవరం రోడ్డు సుమారు 80 లక్షల రూపాయిలు తో మంజూరు చేయిస్తే మూడు సంవత్సరాలనుండి వైసిపి కాలయాపన చేస్తూ అలా గతుకులు,గోతులు తో నిరంతరం ప్రజలు సతమతమవుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని తెలిపారు.గంగంపాలెం,తిరుమలాయపాలెం నుండి యర్రంపాలెం మీదుగా చుట్టుపక్కల గ్రామ ప్రజలు రోజూ వందలాది ప్రజలు గోకవరంనకు వస్తూ ఉంటారని,రోడ్డు పరిస్థితి బాగోకపోయినా చాలా ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారని,ఆటోలు, మోటారు బైక్ లు బూతుల్లో పడి ప్రయాణంలో చాలా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.అలాగే తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిరంతరం వేల సంఖ్యలో భక్తులు వెళ్తుంటారు అలాంటిది తంటికొండ రోడ్డు మరింత దారుణంగా ఉండటం అధికార ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇటుకాయలపల్లి, గాదెలపాలెం,వెంకటనగరం గ్రామం లు రోడ్డులు పరిస్థితి కూడా చాలా అద్వానం గా ఉన్నాయి అని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారని గణేష్ తెలిపారు.అధికార ప్రభుత్వం నాయకులు ఎక్కడైనా కాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసి అమ్ముకుని సొమ్ము చేసుకునే పనిలో ఉన్నారు కానీ ప్రజలు ఇబ్బందులు బాధలు పట్టించుకునే నాధుడు కనిపించడం లేదు ప్రజలు తరుపున టిడిపి పోరాడుతుందని ఐటీడీపి జగ్గంపేట నియోజకవర్గం ప్రెసిడెంట్ ఉంగరాల గణేష్ తీవ్ర ఆవేదన చెందారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రలేచి రోడ్ల పరిస్థితులను బాగు చేయాలని, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేసి ఇల్లు నిర్మించాలని చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

### పౌష్ఠికాహార మాసొత్సవాలలో భాగంగా గర్భిణులకు అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ ఆహార పోషణ



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్:29.కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామం లో సి డి పి ఒ శైలజ గారి ఆధ్వర్యంలో జరిగిన పౌష్ఠికాహార మాసొత్సవాల లో భాగంగా గర్భిణులకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ ఆహార పోషణ గురించి మరియు గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గ్రామంలోని గర్భిణులకు వివరించి పౌష్ఠికాహార పదార్థాలను గర్భిణులకు అందిస్తున్న నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, వైసీపీ ఇంఛార్జి కుంటా రత్న బాబు, అంగన్వాడీ సూపర్ వైజర్ లు మరియు అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

### మణికంఠ స్వీట్ బేకరి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు



భీమిలీ ప్రజాపాలన ప్రతినిధి :మణికంఠ స్వీట్ బేకరీ తగరపువలస యాజమాన్యం శ్రీ ఆది మూలం నాగరాజు మరియు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా వినాయక చవితి ఉత్సవాలు జరిపి అదే విధంగా అమ్మలగన్నమ్మ ముగ్గురమ్మలు మూలకూటమ్మ శ్రీ దుర్గాదేవి నవరాత్రుల పురస్కరించుకొని పలు విశేష కార్యక్రమాలు అవతారాలకు అనుగుణంగా అలంకరణతో విశేష పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు మహా చండీ హోమం సహస్రదీపార్చనలు మాలాధారణ పూజలు నిర్వహించి మణికంఠ స్వీట్ బేకరీ నందు యాజమాన్యం మరియు 50 మంది వరకు కార్మిక సోదరులకు మాలాధారణ వేయించి దీక్ష సమయం పూర్తయ్యేంతవరకు అల్పాహారం భిక్ష సదుపాయాలు కల్పించి దీక్షా విరమణ నిమిత్తం విజయవాడ అమ్మవారి దర్శనార్థం వరకు యాజమాన్యమే బాధ్యతలు స్వీకరించామని తెలిపారు

### అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనం



గోకవరం సెప్టెంబరు 29 ప్రజా పాలన ప్రతినిది: శ్రీ వీరభద్రుని గద్దె మరియు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారు నాలుగో రోజు అన్నపూర్ణాదేవిగా దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు రకరకాల చీరలతో అమ్మవారిని మరియు ఆలయం అంతా చీరలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించి సాయంత్రం నాలుగు గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద నుండి గద్దె వరకు మహిళలతో ర్యాలీ ఏర్పాటు చేయడమైనది.

### జగనన్న రాష్ట్ర అభివృద్ధి పై క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ , జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ కె శ్రీనివాసులు



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్: 29.జగనన్న రాష్ట్ర అభివృద్ధి పై క్యాంపు కార్యాలయం నుంచివీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ల తో సమీక్షిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. బాపట్ల జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ , జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ కె శ్రీనివాసులు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

Activate Windows

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 30, సెప్టెంబరు 2022


## యూరప్ దేశాల ఆర్థిక ఆత్మహత్య

ఫాసిస్టులు ఈ విధంగా కార్మికుల మీద కురిపించే ప్రేమలో నిజాయితీ ఉండదు. వారిది పచ్చి అవకాశవాదం అన్నది విదితమే. ఒకసారి అధికారంలోకి రాగానే మొత్తం ప్లేటు ఫిరాయిస్తారు. తమ మద్దతుదారులు పాత నినాదాలనే కొనసాగిస్తే, వారి మీద కూడా చర్యలు తీసుకోడానికి వెనుకాడరు. ఇలా ప్రజల కష్టాలపై మొసలి కన్నీరు కార్చి ఫాసిస్టు శక్తులు అధికారం చేజిక్కించుకోవడమే అసలు ప్రమాదం.కాని ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే అది రష్యాలో అధికార మార్పుకు దారి తీయవచ్చునన్న పేరాశతో అమెరికా ఉంది. అమెరికా నుండి ఎంత త్వరగా యూరప్ విడగొట్టుకుని సంప్రదింపుల ద్వారా రష్యాతో ఒక ఒప్పందానికి వస్తే అందరికీ అంత మేలు. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధానికి తలపడినందుకు ప్రతీకారంగా రష్యాపై పశ్చిమ పెట్టుబడిదారీ దేశాలు ఆంక్షలు విధించాయి. దానికి ఎదురుదాడిగా రష్యా యూరప్ దేశాలకు సహజవాయువు సరఫరాలను నిలిపివేసింది. రాబోయే శీతాకాలం అంతా యూరప్ లో ఇళ్ళలో, ఆఫీసుల్లో వెచ్చదనం కోసం అవసరమైన గ్యాస్ లేకపోతే చాలామంది పేదలు ఆ చలిని తట్టుకోలేని స్థితి వస్తుంది. ప్రాణనష్టం కూడా జరగవచ్చు. అంతేగాక. భారీ ఎత్తున పరిశ్రమలు కూడా మూత పడతాయి. ఆ మూసివేతల వలన నిరుద్యోగం మరింత పెరుగుతుంది. దాంతోబాటు పేదరికమూ, దుర్భర దారిద్ర్యమూ కూడా కార్మికులలో పెరుగుతాయి.యూరప్ ఎదుర్కొంటున్న ఈ తక్షణ ముప్పు చాలా తీవ్రంగా ఉండబోతున్నది. అంతేకాదు. ఇప్పుడు పెట్టుబడులు యూరప్ నుండి అమెరికాకు తరలిపోతున్నాయి. ఈ తరలిపోయే వేగం రానున్న కాలంలో మరింత పుంజుకుంటుంది. అందువలన దీర్ఘకాలంలో యూరప్ ఖండంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు దెబ్బ తింటాయి. ఇటువంటి తీవ్ర ఆర్థిక దుర్భర పరిస్థితులను యూరప్ తనకు తాను కొనితెచ్చుకున్నవే.ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా అమెరికాకు విశ్వాసపాత్రంగా ఉండడం కోసం యూరప్ ఆర్థికంగా తానే ఆత్మహత్య చేసుకుంటోంది. జర్మనీలో గత ఎస్పిడి ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన ఆస్కార్ లాఫాంటైన్ (ఈయన డై లింక్ అనే వామపక్ష పార్టీ వ్యవస్థాపకుడు) ఉక్రెయిన్ యుద్ధంలో జర్మనీ అమెరికా కు పాలెగాడి మాదిరిగా వ్యవహరిస్తోందని అన్నాడు. నిస్సందేహంగా అతడు చెప్పింది కరెక్ట్.యూరప్ ప్రజల కష్టాలకు వ్లాదిమిర్ పుతిన్ మాత్రమే కారణం అన్న అభిప్రాయాన్ని ఆ ప్రజానీకానికి ఎక్కిస్తున్నారు. వాళ్ళు ఈ విధంగా ప్రచారం చేయడం ఊహకు అందనిదేమీ కాదు. కాని యూరప్‌కు గ్యాస్ సరఫరా చేసే నార్డ్‌స్ట్రీమ్-1 పైప్‌లైన్‌ను పుతిన్ మూసివేయడానికి ముందే యూరోపియన్ దేశాల నాయకులు రష్యన్ గ్యాస్ ను బహిష్కరించాలంటూ రోజూ ప్రకటిస్తూ వచ్చారు. మహా అయితే యూరోపియన్ నేతలు కోరుకున్నట్టే పుతిన్ వ్యవహరించాడని చెప్పవచ్చు. ఒక పక్క యూరప్ దేశాల నుండి అనేక ఆంక్షలను ఎదుర్కొంటూనే, ఇంకోపక్క యూరప్ కు గ్యాస్ మాత్రం రష్యా నిరంతరాయంగా సరఫరా చేస్తూ వుండాలని అనుకోవడం అసంగతం కాదా. యూరప్‌కు అవసరమైనంత మాత్రాన, ఆంక్షల నుండి గ్యాస్ సరఫరాను మినహాయించినంత మాత్రాన రష్యా గ్యాస్ సరఫరా ఎందుకు చేస్తుంది? ఇదేమన్నా ఒక చెంప మీద కొడితే రెండో చెంప కూడా చూపించమన్న సిద్ధాంతమా ? ఒకరి మీద ఆంక్షలు విధించడానికి పూనుకున్నవారు అవతలివైపు నుండి కూడా ప్రతీకార చర్యలు ఉంటాయని సిద్ధపడాలి. అసలు మొదట ఆంక్షల రూపంలో దాడికి తలపడింది పశ్చిమ దేశాలు. కనుక ప్రతీకార చర్య తీసుకునే హక్కు రష్యాకు ఉండి తీరుతుంది. ఐతే, పుతినే అసలు నేరస్తుడని, ఏ కూటమిలో చేరాలో నిర్ణయించుకునే హక్కు ప్రతీ దేశానికీ ఉన్నట్టే ఉక్రెయిన్ కూ ఉంటుందని, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలని నిర్ణయించుకున్నప్పుడు దానిని అడ్డుకునే హక్కు వేరే దేశానికి లేదని యూరప్ దేశాల నేతలు వాదించవచ్చు. కాని ఇదే పశ్చిమ దేశాలు సోవియట్ యూనియన్ చివరి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ కు ఇచ్చిన హామీ మాటేమిటి? అప్పుడు నాటోను తూర్పు దిశగా విస్తరించబోము అని హామీ ఇచ్చారా? లేదా? ఆ తర్వాతనే ఉక్రెయిన్ లో ప్రజాబలం పొంది ఎన్నికైన ప్రభుత్వం రష్యాతో స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసింది. దానిని తప్పుబట్టిన అమెరికా ఆ ప్రభుత్వాన్ని కూలదోయడానికి 2014లో కుట్రలు పన్నింది. ఆ తర్వాత అమెరికా ఆడమన్నట్టల్లా ఆడే కొత్త ప్రభుత్వం ఉక్రెయిన్ లో వచ్చింది. ఆ ప్రభుత్వం ఉక్రెయిన్ లో రష్యన్ జాతి ప్రజలు అధికంగా నివసించే డాన్ బాస్ ప్రాంతం మీద యుద్ధాన్ని తలపెట్టి 14 వేలమంది రష్యన్ల ప్రాణాలు బలిగొంది. ఆ తర్వాతనే రష్యా సైనిక జోక్యం చేసుకుంది. భూగోళంలో 80 దేశాల్లో 800 సైనిక స్థావరాలను అమెరికా ఏర్పాటు చేసుకుంది. అమెరికా ఆధిపత్యాన్ని నిరాఘాటంగా కొనసాగించడమే దానివెనుక లక్ష్యం. పోనీ, ఇదంతా పక్కన పెడదాం. ప్రతీ దేశానికీ తనకు నచ్చిన కూటమిలో చేరడానికి, తన గడ్డమీద తనకు ఇష్టం వచ్చిన ఆయుధాలను మోహరించడానికి హక్కు ఉంది అన్నదే అమెరికా వాదన అయితే, 1962లో తన స్వంత గడ్డ మీద క్యూబా ఆయుధాలను మోహరించడానికి పూనుకున్నప్పుడు అమెరికా ఏకంగా ప్రపంచాన్నే అణుయుద్ధ ప్రమాదపు అంచు దాకా తెచ్చినంత హడావుడి ఎందుకు చేసింది ?అమెరికా ప్రోద్బలంతో యూరప్ రష్యా మీద కయ్యానికి కాలు దువ్వుతోంది. దీని పర్యవసానాలు కేవలం ఆర్థిక వినాశనాన్ని కొనితెచ్చుకోడానికే పరిమితం కావు. రాజకీయ పరిణామాలూ అత్యంత నష్టకరంగా ఉంటాయి. యూరప్ దేశాలు మరింతగా మితవాదం వైపు మొగ్గడమే కాక, ఫాసిజానికి చేరువౌతాయి. కార్మికవర్గం మీద పెను భారాలు పడతాయి. సహజంగానే కార్మికవర్గం ఆ భారాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు పూనుకుంటుంది. కాని ఆ దేశాల్లోని "ఉదార" రాజకీయ కూటములకు ఇదేమీ పట్టదు. రష్యా నుండి గ్యాస్ సరఫరా నిలిచిపోయినందువలన పశ్చిమ దేశాల చమురు కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచి లాభాలను మూటకట్టుకునే పనిలో ఉన్నాయి (అదే విధంగా ఉక్రెయిన్ యుద్ధానికి సైనిక సరఫరాల ఖర్చు నిమిత్తం అమెరికన్ ప్రజలమీద మోపిన అదనపు పన్నులు అక్కడి ప్రజలకు భారం కాగా అక్కడి ఆయుధాల ఉత్పత్తి కంపెనీలకు బ్రహ్మాండమైన లాభాలను తెచ్చిపెడుతున్నాయి.). ఐతే యూరప్ లోని కొన్ని వామపక్షాలు సైతం తమ ప్రభుత్వాల కయ్యాలమారితనానికి వత్తాసు పలుకుతున్నాయి. ఇది బాధాకరం.ఇంకోపక్క యూరప్ లోని పలు ఫాసిస్టు గ్రూపులు జరగబోతున్న వినాశనం గురించి గగ్గోలు పెడుతున్నాయి. ఈ సమయంలో తాము గనుక కార్మికవర్గం మీద పడుతున్న భారాల గురించి ఆందోళనలకు దిగితే అది ఫాసిస్టు శక్తులతో తామూ గొంతు కలిపినట్టు అవుతుందన్న వాదనను అనేక వామపక్ష గ్రూపులు చేస్తున్నాయి. ఉదాహరణకు జర్మనీ లోని ఆఫడ్ అనే ఫాసిస్టు గ్రూపు ప్రభుత్వ చర్యలకు నిరసనలు తెలుపుతున్నాయి. ఐతే ఫాసిస్టులు ఈ విధంగా కార్మికుల మీద కురిపించే ప్రేమలో నిజాయితీ ఉండదు. వారిది పచ్చి అవకాశవాదం అన్నది విదితమే. ఒకసారి అధికారంలోకి రాగానే మొత్తం ప్లేటు ఫిరాయిస్తారు.

# కుడి పక్కకు కుంగుతున్న ప్రపంచం!



రాతన రాజ్యాల్లో రోమన్ సామ్రాజ్యం ఒకటని తెలుసు. సోనియాగాంధీ సొంత దేశం ఇటలీ అని తెలుసు. ఈ మధ్య తెలుగు సినిమాల్లో కూడా మిలన్, సిసిలీ కనిపిస్తున్నాయని తెలుసు. తూర్పు ప్రపంచపు ఇటాలియన్ భాషగా తెలుగుని చెప్పుకుంటారని తెలుసు. రెండు ప్రపంచయుద్ధాల్లోనూ ఆ దేశం 'ఆ' వైపున ఉందని తెలుసు. హిట్లర్ అంత కాకున్నా, ముస్సోలినీ అనే వాడికి ప్రపంచస్థాయి అపకీర్తి ఉందని తెలుసు. అంతకు మించి ఇటలీతో మనకు పెద్దగా సంబంధం లేదు.కొందరు జన్మించిన వేళా విశేషం, భూకంపాలూ తుఫానులూ వస్తాయట. మరి కొందరు పాలకులయిన వేళ ఆనందమానందం కాక, భయభ్రాంతులు కలుగుతాయట. జార్జియా మెలోని అనే రాజకీయవాది ఇటలీ నాయకురాలిగా ఎన్నికయ్యేసరికి, తక్కిన ప్రపంచం హాహాకారాలు కాకపోయినా కలవరాలు పడుతోంది. ఎందుకంటే, మెలోనీ కుడిపక్క సిద్ధాంతాలను నమ్ముతారు. ఇంతా అంతా కుడి కాదు, బాగా, ఆ చివర దాకా ఉండే కుడి వాది ఆమె. అదురూ బెదురూ లేకుండా ముస్సోలినీ కుదురు నాది అని చెప్పుకోగలరు. ఫాసిస్టు అనే మాట ఇక్కడ ఒక దూషణో ఆరోపణో అవుతుంది కానీ, మెలోనికి అది విశేషణం, విభూషణం కూడా. ఇంకా అధికారం బదిలీ కాలేదు, ప్రస్తుత ప్రభుత్వం గడువు ముగిసి, మెలోని ప్రధాని కావడానికి ఇంకో నెల పట్టవచ్చు. ఇరవయ్యారు శాతం ఓట్లతో ఆమె ఏర్పరచబోయేది సంకీర్ణ ప్రభుత్వమే కాబట్టి, తన సిద్ధాంతాలను పూర్తిగా ఆచరణలో పెట్టడానికి ఆమెకు అవకాశం ఉండదని, యూరప్‌లో ఉన్న మధ్యస్థ రాజకీయాలలో మధ్యగాను, ఎడమగాను ఉన్నవారు, కుడి రాజకీయాలలో మధ్యస్థంగానూ కాస్త ఎడంగా ఉన్నవారు, ఎడమ రాజకీయాలలో అవశేషంగా మిగిలినవారు ఆశిస్తున్నారు. అనుకున్నట్టుగానే, తాను కొన్ని మెట్లు దిగడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆమె సూచనలు పంపుతున్నారు. 'నేను ఇటాలియన్లందరికీ ప్రధానిగా ఉంటాను' అని ఆమె ప్రకటించారు. అంటే ఏ ఒక్కరికో కాదు, అన్ని భావాల వారికి, అన్ని పార్టీల ఓటర్లకు ప్రతినిధిగా వ్యవహరిస్తాను అని చెబుతున్నట్టు లెక్క. ఈ మాటలు మన దేశంలో కూడా 2014లోను ఆ తరువాత కూడా విన్నట్టు అనిపిస్తే, అందుకు మన జ్ఞాపకశక్తిని అభినందించుకోవలసిందే. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అన్నది ఏ దేశంలో అయినా ఆదర్శమే కదా? అబార్షన్ల విషయంలో వైఖరిని సడలించుకోవడానికి అభ్యంతరం లేదని కూడా ఆమె మరో సయోధ్య బాణం వదిలారు. అయితే, గర్భస్రావం చేయించుకోవడం ఒక్కటే మార్గం అన్న నిర్బంధ పరిస్థితిలో ఉన్నవారికి మరొక మార్గాన్ని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తామని, అబార్షన్ చేయకుండా నిరాకరించే హక్కు డాక్టర్లకు ఇస్తామని ఆమె చెప్పారు. అందరి నాయకురాలిని అని చెప్పినంత సరళంగా లేదు కదా, ఈ వైఖరి! ఒకేసారి విరుచుకుపడినట్టు కాక, చాపకింద నీరులాగా తాను అనుకున్నది చేస్తాను సుమా అన్న వాగ్దానం ఆమె మాటల్లో ధ్వనిస్తున్నది. మన దేశంలో మాత్రం 2014లో ఉన్నట్టు 2019లో ఉన్నారా? ప్రపంచంలో కుడివాదం సుడులు తిరుగుతూ అధికారపీఠాలను అందుకోవడం ఇప్పుడు మొదలయింది కాదు. ఐరోపాలో నయా ఫాసిజం, నయా నాజీజం చిన్నచిన్న బృందాలుగా ఎప్పటినుంచో ఉనికిలో ఉన్నాయి. ఈ శతాబ్ది ఆరంభంలోనే మొదలైన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేస్తున్నప్పుడు, అంతరాలు మరింత పెరిగి అగాధాలుగా మారుతున్నప్పుడు, ప్రపంచీకరణలో అస్తిత్వాలు అన్నీ మునిగిపోతున్నప్పుడు, ఇంతకాలంగా ఏలికలుగా ఉన్న మధ్యేవాద రాజకీయాలు, మధ్యస్థ కుడి ఎడమ రాజకీయాలు అన్నీ జనం అనుభవంలో పరాజితమయ్యాయి. అదే కుడివాదానికి ఊతం అయింది. అణగారినవారికి కొత్త ఆలంబనలు ఏర్పడ్డాయి. జాతులు, తెగలు, భాషలు, చారిత్రక గర్వాలు వేదిక మీదకు వచ్చాయి. ఆర్థికంగా సామాజికంగా బలాఢ్యుల మీదకు గురిపెట్టవలసిన ఆగ్రహం, నిస్సహాయులైన మైనారిటీల మీద, శరణార్థుల మీద, స్త్రీల మీద దారిమళ్లింది. ప్రజలు విచక్షణ కోల్పోయి, జాతీయత పేరిట, జాతి లక్షణాల పేరిట, తమకు వ్యతిరేకమయిన విధానాలనే ఆరాధించడం మొదలుపెట్టారు. అమెరికాకు కూడా పాకిన ఈ జాడ్యం ట్రంప్ రూపంలో వ్యక్తమయింది. ట్రంప్ మూర్ఖత్వానికి, అహంకారానికి అమెరికాలోని గ్రామీణులు, కార్మికులు పునాది వర్గాలుగా ఉన్నారు. అమెరికన్ రాజకీయాలలో సాంప్రదాయ, మితవాద కోవకు చాలా కాలంగా రిపబ్లికన్లు ప్రాతినిధ్యం వహిస్తుండగా, డొనాల్డ్ ట్రంప్ అందులో తీవ్రవాదిగా పరిణమించాడు. ఇప్పుడు యూరప్‌లో జరుగుతోంది కూడా అటువంటిదే. అతి మితవాదులు, లేదా తీవ్ర సంప్రదాయవాదులు ఆ ఖండం మీద బలమైన పక్షాలుగా రూపొందారు. ఇప్పుడు మోహరింపులు కుడి ఎడమల మధ్య కాదు, మధ్యస్థ పార్టీలలోని కుడి, ఎడమ మొగ్గుల మధ్య కాదు, కనీసం మధ్యస్థ, కుడిపక్షాల మధ్య కూడా కాదు. కుడి పార్టీలలోని తీవ్ర, మిత పక్షాల మధ్య. అక్కడక్కడ ఫ్రింజి ఎలిమెంట్లుగా ఉండిన తీవ్ర కుడివాలులు ఇప్పుడు ప్రధానస్రవంతి అయ్యారు. వీరందరికీ, యూరోపియన్ యూనియన్ మీద కోపం. అది రద్దు కావాలని, తమ దేశం దానినుంచి వైదొలగాలని లేదా, ఈయూను కేవలం సమన్వయ సంఘంగా మాత్రమే పరిగణించాలని వీరంతా కోరుకుంటారు. స్వలింగ ప్రేమలంటే వీరికి ఏవగింపు. వాటికి గుర్తింపులను ఇవ్వకూడదని వారి సిద్ధాంతం. గ్లోబలైజేషన్ వల్ల, యూరోపియన్ యూనియన్ వల్ల జాతుల సొంత అస్తిత్వాలు సమసిపోతున్నాయన్నది వారి ఫిర్యాదు. ఐరోపాయేతర దేశాల నుంచి వలసలను నిరోధించడం వీరి ఎజెండా. ముఖ్యంగా సిరియా నుంచి, మొత్తంగా ముస్లిం దేశాల నుంచి శరణార్థులను ఆదరించకూడదు. ఉన్నవారిని పంపించివేయాలి. వలసగా వచ్చినవారు ఒకనాడు తమ వలసగా ఉన్న దేశం నుంచి వచ్చినా సరే, రానివ్వకూడదు. అంటే, ఇంగ్లండుకు ఇండియన్లు, పాకిస్థానీయులు, బంగ్లాదేశీయులు రాకూడదు. ఫ్రాన్స్‌కు అల్జీరియన్లు రాకూడదు. ఇటలీకి లిబియన్లు రాకూడదు. తమ దుస్థితికి ఈ వలస జనమే కారణమని, తమకు దక్కవలసింది వారికి పెట్టవలసి వస్తోందని ఐరోపా జనం అనుకుంటున్నారంటే, ఎటువంటి మార్పు అది? ఒకనాడు యూరోపియన్ కులీనులకు కమ్యూనిజం భూతమైంది, ఇప్పుడు కనీస మానవత్వమూ ఉదారత్వమే భూతాలయ్యాయి.

జర్మనీలో, ఇంగ్లండ్‌లో గద్దెనెక్కినవారు కుడిగా నడిచేవారే కానీ మరీ బీభత్స భయానకులు కారు. కానీ, హంగరీలో, స్వీడన్‌లో, పోలండ్‌లో తీవ్రమైన రైటిస్టులే అధికారంలోకి వచ్చారు. ఫ్రాన్స్‌లో కూడా ఈ మధ్య కుడిపక్షం బాగా బలపడిపోయి నేషనల్ ర్యాలీ నాయకురాలు లె పెన్ అధ్యక్ష ఎన్నికలో రెండో రౌండు దాకా వచ్చారు కానీ, చివరకు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మళ్లీ గెలిచారు. మొదటిసారి పోటీ చేసినప్పుడు మధ్యస్థంగానే కొనసాగుతానని వాగ్దానం చేసిన మాక్రాన్, ఆచరణలో కుడివిధానాలకే మొగ్గుచూపారు. ఈ సారి మరింత కుడి నేత అయిన లె పెన్‌నే జనం ఎంచుకుంటారేమోనన్న ఆందోళన యూరప్‌లో ఉండింది. ఆ గండం గడచినా, ఇటలీ ఎన్నికల ఫలితాలు ఫ్రాన్స్ నేతలకు రుచించలేదు. మెలోని ప్రధాని కావడం ఖాయం అయ్యాక, ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్ హెచ్చరిక లాంటి ప్రకటన ఒకటి చేశారు. ప్రజల అభీష్టం మీద వ్యాఖ్యానించడం తనకు ఇష్టం లేదని, కానీ, మానవహక్కులను ఆ దేశం ఎట్లా గౌరవిస్తుందో, ముఖ్యంగా అబార్షన్ అవకాశాల విషయంలో ఎట్లా ఉంటుందో తాము ఒక కంట గమనిస్తూ ఉంటామని అన్నారు. అమెరికా కూడా షరతులతో కూడిన అభినందనలనే అందించింది. ఉక్రెయిన్ స్వాతంత్ర్యం, సుస్థిర ఆర్థికాభివృద్ధి వంటి యథావిధి మాటలతో పాటు, మానవహక్కుల సంరక్షణ కూడా తమ సంబంధాలలో ఉమ్మడి అంశంగా ఉంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నారు. అమెరికాయే అంతో ఇంతో ఉదారంగా మిగిలిపోయే దేశంగా కనిపిస్తోంది.దీన్నంతా చూస్తుంటే, మనదేశం గురించిన బాధ కొంత ఉపశమిస్తుంది. పరవాలేదు. ఇదొక విశ్వవ్యాప్త పరిణామం. మనమొక్కళ్లమే చెడిపోలేదు. పదిమందితో పాటు పడే కష్టం, మరీ అంత కష్టం కాదు. ఒకచోట, ముస్సోలినీ వారసత్వాన్ని గర్వంగా చెప్పుకునేవారు నాయకులయ్యారు. నాథూరామ్ గాడ్సేని గొప్పగా స్మరించుకునేవారు మన దేశంలో వైభవం దక్కించుకున్నారు. మనం కూడా శరణార్థులపై కోపం పెంచుకుంటున్నాం. మైనారిటీలకు, జర్మనీలో యూదులకు పట్టినంత అదృష్టం పట్టిస్తున్నాము. ముస్సోలినీ సోషలిస్టు రష్యాతో ఒప్పందాలు చేసుకుంటూనే, కమ్యూనిస్టు గ్రాంసీని ఎడతెగని నిర్బంధంలో ఉంచాడు. ఇందుకు మన దగ్గరా ఉదాహరణలు కొల్లలు. నిరాశకు ఆస్కారం భూగోళమంతా విస్తరించి ఉన్నది.ప్రపంచానికి ఆశ కాకపోవచ్చును కానీ, మంచికి రోజులు ఉన్నాయని అనిపించే ఒక ఉదాహరణ చెప్పుకోవాలి. క్యూబాలో ఈ నెలలో జరిగిన రిఫరెండం అది. పెళ్లిని, కుటుంబాన్ని, బాధ్యతలను నిర్వచించిన ఫ్యామిలీ కోడ్‌పై జరిగిన జనాభిప్రాయసేకరణ అది. స్వలింగ వివాహాలను అనుమతిస్తూ, పెళ్లిని ఇద్దరు వ్యక్తుల మధ్య ఇష్టపూర్వకంగా జరిగే కలయికగా కోడ్ నిర్వచించింది. స్వలింగ వివాహం చేసుకున్న జంటలు పిల్లలను దత్తత తీసుకోవడాన్ని కోడ్ అనుమతించింది. రకరకాల లైంగికతలను గుర్తించడమే కాకుండా, వివాహాలన్నిటిలోను భాగస్వాములకు సమాన హక్కులను బాధ్యతలను శాసనబద్ధం చేసింది. పిల్లలకు తల్లిదండ్రుల నుంచి అధిక రక్షణను అందించింది. సహజమైన హక్కులకు రిఫరెండం ఎందుకు అని ఎల్జిబిటి కమ్యూనిటీ అభ్యంతరం చెప్పింది. జనాభిప్రాయం చట్టానికి బలాన్ని ఇస్తుందని ప్రభుత్వం సమర్థించుకుంది. కోడ్‌ను మొత్తంగా రోమన్ క్యాథలిక్ చర్చ్ వ్యతిరేకించింది. ఇప్పటికే ఆలస్యం అయిన మార్పులు ఇవి అని ప్రభుత్వం వాదించింది. విస్తృతమైన అనుకూల ప్రతికూల వాదనల ప్రచారం తరువాత క్యూబన్లు 67 శాతం ఓట్లతో కోడ్‌కు మద్దతు తెలిపారు. 'ప్రేమ ఇప్పుడు చట్టం కూడా' అని క్యూబన్ ప్రధాని ప్రకటించారు. పరవాలేదు, ఎక్కడో ఒక చోట కాలం ముందుకు కూడా నడుస్తున్నది.

# వీధి బడి

వీధి బడి
నాకు ఇంకా గుర్తే
మనసుకి ఊహలు మొలిచి
బడిబాట పట్టిన తొలి రోజుల్లో
చేతులు పలపుల్లల కోసం
ఎంత ఆత్రుతగా ఎదురుచూసేవో!
అవి నోట్లోనే కరిగేవో?
దిద్దడంతోనే అరిగేవో?!
చిరుగుల పంట్లాం
చిల్లుల్లోంచే జారిపడేవో తెలీదు కానీ,
రోజుకో కనికి మాత్రం మాయమైపోయేది
మట్టి పలక బీటలు వాడినప్పుడల్లా
వీపు విమానం మోతెక్కేది
ఎంత లేదన్నా
నాలుగైదు పలకల పగిలితేనే
అక్షరాలు చేతికి తిరిగేవి
గబగబా అక్షర యజ్ఞాన్ని పూర్తి చేసేసి
అచ్చు పుస్తకాలు తిరగేయాలని
మనసెంత ఉవ్విళ్ళూరేదో?
అర్ధ సంవత్సరం పూర్తయ్యాక
గుణింత పదాలు వచ్చాక
పాఠ్య పుస్తకం పట్టడం...
జీవితం సాధించిన మొట్టమొదటి
విజయం
పుటలు తెరవగానే గుప్పుమన్న
కొత్త పుస్తక సువాసనలు గుర్తొస్తే
ఇప్పటికీ మనసంతా పరిమళ తుళ్ళింతే!
ఉత్సాహం ఉరకలేసినప్పుడల్లా
'బొమ్మొస్తుందా? లేదా?' అంటూ
పేజీలు తిప్పుతూ ఆడిన ఆటలకి పాఠ్య
పుస్తకమంతా
కరతలామలకమైపోయేదిజి
నెమలికన్నుకి తాటిపువ్వారం మేతేసి
పిల్ల నెమలీక కోసం రోజుల తరబడి
పుస్తకాల్లో వెతుక్కోవటం ఇప్పటికీ
ఆశ్చర్యమే!

ఈడు రాకుండా పాఠశాల ప్రవేశాలు
చేరిన రోజునే బ్యాగ్డు పుస్తకాలు
అదే పనిగా అక్షరాలు బుక్కించి
పరీక్షల్లో కక్కించే ఆధునిక పోకళ్ళు
ర్యాంకులు, మార్కులు తెచ్చినా



ఎన్నటికీ జ్ఞానాన్నిచ్చేది?
జ్ఞాపకాలు మిగిల్చేది నా వీధి బడే!

- చిలుకూరి శ్రీనివాసరావు

## బి.పి మండల్ విగ్రహా దిమ్మ కాల్చివేత తో,బి.పి మండల్ 2 ఉద్యమం ప్రారంబిస్తాం.. బిసిఇఎఫ్



గుంటూరు:- గుంటూరు నగరం గోరంట్ల పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డు, చిల్లీష్ రెస్టారెంట్ వద్ద ఏర్పాటు చేసిన మాన్య బి.పి.మండల్ విగ్రహా దిమ్మను ఏలాంటి సమాచారం ఇవ్వకుండ కూల్చివేత చేయడం అమానుషం అని బి.సి ఆత్మ అభిమానం దెబ్బతిన్నదనీ,బి.సి. ఎంప్లాయుష్ ఫెడరేషన్ ఎ.పి గౌరవ అధ్యక్షుడు శ్రీ రమణయ్య గారు,శ్రీ ఆలా వేంకటేశ్వర్లు ఒక సమావేశంలో విమర్శించారు. గౌరవనీయులైన మేయర్ గారికి,జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ గారికి అనుమతి కొరకు దరఖాస్తు చేసుకున్న తరువాత నే బి.పి మండల్ విగ్రహా శంకుస్థాపను మండల్ గారి మనుమడు సూరజ్ మండల్ గారిచే,సందీప్ మండల్ గారి మరియు బి.సి నాయుకులు చే శంకుస్థాపన చేయుడంజరిగింది.తీరా శంకుస్థాపన చేసినాక దిమ్మను మున్సిపల్ కార్పొరేషన్ వీరు కోల్చవేయడం, బి.సి సమాజాన్ని అవమానం చేయడమే అన్నారు.కావున ప్రభుత్వం స్పందించి విగ్రహాం ను ఏర్పాటు కు అవకాశం ఇవ్వాలనీ బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు మేకల సుబ్బారావు, శివనాగేశ్వరావు లు కోరారు.గురువారంనాడు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గారిని కలిసి వినతిపత్రం ను కూడ ఇచ్చినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి శివపూర్ణయ్య, ప్రదాన కార్యదర్శి బట్టా భాస్కర్, ఆర్థిక కార్యదర్శి కట్టెబోయిన నరసింహారావు, వ్యవస్థాపకఅధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్, సలహామండలి కమిటి చైర్మన్ సాదం సత్యనారాయణ, నగర అధ్యక్షుడు వరికల్ల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు సంస్మరణ సభలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ సెప్టెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:పశ్చి మగోదావరి జిల్లాలోని మొగల్తూరులో ఏర్పాటుచేసిన సినీ ప్రముఖులు దివంగత కృష్ణంరాజు సంస్మరణ స భలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు , అనంతరం సినీ హీరో ప్రభాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు , కృష్ణం రాజుసతీమణి శ్యామలా దేవిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి వేణుగోపాలకృష్ణ , పౌరసర ఫ రాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు , పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా , చీప్ విప్ ము దునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

## కీసర నుంచి గండేపల్లి వెళ్లే రోడ్డులో ప్రతిరోజు ట్రాఫిక్ అంతరాయం

కంచికచర్ల సెప్టెంబర్ 29ప్రజాపాలన ప్రతినిధి: రహదా రి అక్రమాలకు గురికావడంతో వాహనచోదకులు ఇ బ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని పలు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకి వెళి తే మండల పరిధిలోని కీసర గ్రామం నుంచి గండేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై ఇరువైపుల పలు దుకాణాలు అక్రమ నిర్మాణం చేయడంతో రోడ్డు విస్తరణ తగ్గిపో యి దుకాణాలకు వచ్చే వాహనాలు రోడ్డుపైన నిలుపు దల చేయడంతో ప్రతిరోజు ట్రాఫిక్ అంతరాయం కలు గుతుంది ఆ రోడ్డు మార్గం ప్రతినిత్యం వందల సంఖ్య లో వాహనాలు సెంటిని ఫ్యాక్టరీ సంబంధించి పలు లారీలు రహదారి పైనే ప్రయాణం చేయాల్సి ఉంది ఈ తరుణంలో రోడ్డు విస్తరణ తగ్గిపోవడంతో వాహనా లు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వ స్తుంది రహదారి సమస్యపై పలుమార్లు పలు పేపర్ లో వార్తలు విస్తరించిన అప్పటికీ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాహ న చోదకులు కోరుతున్నారు.

## మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ లో చోరీ



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ సిపిఐ పార్టీ ఆఫీస్ పక్క విధిలో ఉన్న వాసవి లక్ష్మీ పరమేశ్వరి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ లో చోరీ 70. వేల రూపాయలు అపహారణ.

## ప్రజాసమస్యల పరిష్కారానికి గడపగడపకు- మన ప్రభుత్వం:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప ట్ట ణంలోని ఐదో వార్డులో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజ లకు అవగాహన కల్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు- అధికారులు సం యుక్తంగా ప్రజల ముంగిటకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ,పరిష్కరించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గడపగ డ పకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు ,ప్రజల పట్ల బాధ్యతతోజవాబుదారీత నం తో పనిచేయడానికి ఈ కార్యక్రమం దోహదపడు తుం దన్నారు ,గత ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో తప్ప సాధారణంగా ప్రజల వైపు చూసే వారు కాదని , కానీ నేడు గత ప్రభుత్వాల పరిపాలనకు భిన్నంగా ప్ర భుత్వమే ప్రజల ఇంటి ముందుకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడేలా చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదన్నారు ,ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే వారికి తప్పకుండా ప్రజాదరణ ఉంటుందని - ప్ర జల కోసం పరితపించి పనిచేస్తున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉంటా రని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో నగర పం చాయతీ వైస్ చైర్మన్, కమిషనర్ ,ఏఈ , కౌన్సిల్ మరి యు కోఆప్షన్ సభ్యులు , సచివాలయ సిబ్బంది -వా లంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## వైయస్సార్ చేయూత వారోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు సెప్టెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి వై యస్సార్ చేయూత వారోత్సవాలలో భాగంగా గురు వారం మండల పరిధిలోని 2840 మంది అక్కచె ల్లె మ్మలకు చేయూత ద్వారా 5 కోట్ల 32 లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి ఈకార్యక్రమంలో శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని లబ్ధిదారులైన మహిళలకు చేయూత చెక్కును అం దించారు , అనంతరం మహిళలతో కలిసి ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పా లాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని , మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని - మహిళలే ప్రతి కుటుంబానికి మూల స్తంభాలని ,అటువంటి మహిళల జీవితాలలో వెలు గులు నింపేందుకు వైయస్సార్ చేయూత పథకం ద్వా రా ఆర్థిక సహకారం అందిస్తున్నారని తెలిపారు ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ,జడ్పిటిసి కీర్తి సౌజ న్య, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రమేష్ బాబు, ముత్తారెడ్డి , షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం ,పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దీక్షకు సంఘీభావం తెలిపిన పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు



జగ్గయ్యపేట సెప్టెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి:రా ష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఈరోజు వత్సవాయి మండలం %ు% వత్సవాయి గ్రామం లో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో శ్రీరామ్ తాతయ్య గారు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో తాతయ్యకి పట్ట ణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు తెలుగు దేశం పార్టీ వార్డ్ కౌన్సిలర్లు సంఘీభావం తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు విభాగం అ ధ్యక్షులు కానూరి కిషోర్, అమరావతి పరిరక్షణ జేఏసీ నాయకులు ధూళిపాళ్ల లక్ష్మణరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెబోయిన రామ లక్ష్మి, షేక్ సత్తార్, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, రాటకొండ విజేశ్వరరావు, గెల్లా వైకుంఠేశ్వర రావు, షేక్ ఇంతి యాజ్,వార్డు కౌన్సిలర్లు సామినేని మనోహర్, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, కర్ల జోజి, గుంజ నర సయ్య తదితరులు పాల్గొన్నారు

## సందడిగా బీఎన్ఐ బాడ్మింటన్ లీగ్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : వ్యాపారస్తుల పరస్పర సహకార, అభివృద్ధి వేదిక బీఎన్ఐ బాడ్మింటన్ లీగ్ సందడిగా సాగింది. గురునానక్ కాలనీ సాయి సందీప్ బాడ్మింటన్ అకాడమీలో బుధవారం జరిగిన ఈ టోర్నీలో బీఎన్ఐ సభ్యులు, వారి కుటుంబసభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్త్రీలు, పురుషులు, బాలబాలికలు మొత్తం మూడు విభాగాల్లో జరిగిన ఈ బీఎన్ఐ బాడ్మింటన్ లీగ్ సీజన్-3లో మొత్తం 140 మంది పాల్గొని టోర్నీని విజయవంతం చేశారు. బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) విజయవాడ చాప్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ నిర్వహణలో జరిగిన ఈ టోర్నీ ఆద్యంతం రసవత్తరంగా సాగింది. సభ్యులు, వారి కుటుంబసభ్యులు ఒకరినొకరు ఉత్సాహపరచుకుంటూ, బీఎన్ఐ ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తూ, రోజంతా ఉల్లాసంగా గడిపారు. పోటీల్లో విజేతలు, రెండోస్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ టోర్నీ ఛైర్మన్ గా దేవకుమార్, టైటిల్ స్పాన్సర్ గా భ్రమర టౌన్ షిప్ అధినేత మారం చంద్రశేఖర్ వ్యవహరించగా, టోర్నీ నిర్వహణకు పలువురు సహాయ సహకారాలు అందించారని జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. వ్యాపారాభివృద్ధికి పరస్పర సహకారం అందించడమే కాకుండా, సభ్యులందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా బీఎన్ఐ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తుందని వారు చెప్పారు. సభ్యులందరూ కుటుంబసభ్యులతో కలిసి ఆహ్లాదకరంగా గడిపేందుకు ఈ బాడ్మింటన్ లీగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. బీఎన్ఐ బాడ్మింటన్ లీగ్ సీజన్-3కి విశేష స్పందన లభించడం పట్ల జై దేశాయ్, విశాల్ దేశాయ్ సంతోషం వ్యక్తం చేశారు.

## బొల్లాపల్లి మండలం దొండపాడు చెరువులో పేరూరుపాడుకి చెందిన దూపాటి చంద్రశేఖర్ (నాని) మృతి



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి):పేరూరు పాడు కి చెందిన ధూపాటి చంద్రశేఖర్ (నాని) కి సుమారు18 సంవత్సరాలు దొండపాడు పేరూరుపాడు గ్రామాలకు చెందిన చెరువు కి ఉదయాన్నే అతని ఇద్దరు మిత్రులు తో కలిసి బహిర్భూమికి వెళ్ళగా పై జేబులో ఉన్న సెల్ ఫోను చెరువులో పడటంతో ఫోన్ కోసం దిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన పేరూరు పాడులో జరిగింది. అతనితో వెళ్లిన ఇద్దరు పిల్లలు దిగలేక పరిగెత్తి గ్రామస్తులకి చెప్పగా వాళ్లు వచ్చి మృతదేహాన్ని బయటికి తీసిన సంఘటన జరిగింది అని అన్నారు. వాపోతున్న కుటుంబ సభ్యులు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు గతంలో కూడా ఇలానే మృతి చెందారని అన్నారు. చెరువుకి ఎలాంటి భద్రత లేదని గ్రామస్తులు భయపడుతున్నారని అన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

### చేయూత వారోత్సవాలలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రతి కుటుంబానికి మహిళలే రథసారథులుగా వ్యవహరిస్తూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ చేయూత పథకాన్ని అమలు చేస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్లోని బూదాల ఆదాం కళ్యాణ మండపం నందు ఆరో రోజు జరిగిన వైఎస్సార్ చేయూత వారోత్సవాలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజా రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. . కార్యక్రమంలో పీఓయూసిడి శకుంతల, సిడిఓ జగదీశ్వరి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ఎండి షాహినా సుల్తానా, ఇసరపు దేవి, జానారెడ్డి, నాయకులు హఫీజుల్లా, ఇసరపు రాజారమేష్, ఉమ్మడి వెంకట్రావు, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, భోగాది మురళి, రామాంజనేయులు, శాంతకుమారి, గల్లెపోగు రాజు, షేక్ అమిత్, ఇస్మాయిల్, కొండలరావు, మేడా శ్రీను, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ రంగాలలో నిష్టాలనుతులైన ప్రముఖులకు సన్మాన సేవా అవార్డ్స్ ప్రకటించిన గుర్రం జాషువా సాంస్కృతిక సమాఖ్య



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): గజవల్లి వారికిశ్రీ గుర్రం జాషువా సాంస్కృతిక సమాఖ్య వినుకొండ వారు శ్రీ గుర్రం జాషువా 127వ జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో నిష్టాలనుతులైన ప్రముఖులకు సన్మాన సేవా అవార్డ్స్ ప్రకటించడం జరిగినది. అందులో భాగంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్, ఆర్యవైశ్య సంఘం సదావర్తి సహాయ కార్యదర్శి ,సాయి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, శ్రీ కోదండ రామాలయ అభివృద్ధి కమిటీ కార్యనిర్వాహకులు, శ్రీ గజవల్లి నాగ పవన్ కుమార్ వివిధ రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా శ్రీ గుర్రం జాషువా సేవా పురస్కార్ అవార్డుపురపాలక సంఘంచైర్ పర్సన్ షేక్ షకీల మేడం శ్రీ గుర్రం జాషువా సాంస్కృతిక సమైక్యఅధ్యక్షులులి సిహెచ్ జాన్ సుందరరావు ,కార్యదర్శి రెడ్డి బోయిన.ప్రసన్న కుమార్ కోశాధికారి భాగవతుల .రవికుమార్ జి కమలారం మరియు జాషువా సాంస్కృతిక సమైక్య కమిటీ సభ్యులు నాయకులు అందరూ కలిసి శ్రీ గుర్రం జాషువా సేవా పురస్కార్ అవార్డు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగాసేవ పురస్కార్ అవార్డుఅందుకున్నశ్రీ గజవల్లి నాగ పవన్ కుమార్ శ్రీ గుర్రం జాషువా సాంస్కృతిక సమాఖ్య వారికి సభ్యులకు పేరుపేరునా అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్య వర్సిటీకి ఎన్.టీ.ఆర్ పేరు మార్పుకు జీ.వి.ఆంజనేయులు నిరసన




వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి):ఆరోగ్య వర్సిటీకి ఎన్.టీ.ఆర్ పేరు మార్పుకు నిరసనగా వినుకొండ మాజీ శాసన సభ్యులు జీ.వి.ఆంజనేయులు అధ్యక్షతన నిరసన దీక్ష శివయ్య స్తూపం సెంటర్ నందు నిర్వహించారు. కార్యక్రమం లో "టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీం ఖాన్ ", అయుబ్ ఖాన్ , సౌదగర్ జాని బాష గారు,పి వి సురేష్ , పత్తి పూర్ణ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మచిలీపట్నం సంద్రంగా మారిన వేళ!

## ఈ పాపం పాలకులదా.. ప్రశ్నించడం మానేసిన ప్రజాలదా!

## దోచుకో.. దాచుకో.. అన్నట్లు పాలకుల పాపం ప్రజలపై పడుతుంది..



మచిలీపట్నం టౌన్ : సెప్టెంబర్ 29 ప్రజాపాలన :మచిలీపట్నం లో చినుకు పడితే చిత్తడే! దేశంలోనే మచిలీపట్నం కి ఎంతో పేరు ప్రఖ్యాతలు... గతమెంతో ఘనం..ప్రస్తుతం శున్యం..భవిష్యత్ పై ఆశేలేదాయే..ప్రతి ఒక్కరికి తమ ప్రాంతం గురించి పేరు గర్వంగా చెప్పుకునే అవకాశం ఉంటుంది కానీ మచిలీపట్నం వాసులకు ఆ అవకాశం లేకుండా పోయింది మరి ముఖ్యంగా వర్షాకాలం అయితే బ్రతుకు బందరు బస్టాండ్ అని ఎగతాళి చేస్తారంటే బందరు పరిస్థితి ఎలా తయారయ్యిందో అర్థమవుతుంది. కార్పొరేషన్ అయ్యింది అనుకుంటే 2 గంటల పాటు కురిసిన భారీ వర్షానికి మంగినపూడి బీచ్ పొంగి నగరంలోకి ప్రవేశించిందా అన్నట్లు తయారయ్యింది పరిస్థితి... ఇక్కడి నాయకుల పరిస్థితి అయితే అధికారం మీద వున్న మోజు అభివృద్ధి మీద లేదు. చినుకు పడితే బందరు పరిస్థితి ఇంతేనా! అని బందరు ప్రజలు వాపోతన్నారు. బుధవారం అర్ధరాత్రి మూడు గంటల నుండి 5 గంటల వరకు కురిసిన వర్షంతో మచిలీపట్నంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ సెంటర్ వరకు చెరువులను తలపించాయి. ఎటు చూసినా వర్షపు నీరే.బస్టాండ్ లోపల మోకాలు లోతు నీళ్ళు నిలవడం తో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు . కోనేరు సెంటర్ వద్ద ప్రతి రోజూ కూరకాయలు అమ్ముకునే చిరు వ్యాపారస్తుల పరిస్థితి అయితే నరకప్రాయంగా మారింది. కాగా వేంకటేశ్వర సినిమా హాల్ దగ్గర నీళ్ళలో అనాథ శవం దొరికింది. జిల్లా కోర్టు వెళ్లే మార్గంలో నారాయణా స్కూల్ మార్గం సైతం నీరు నిలవడం తో స్కూల్ కు వెళ్లాల్సిన పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఎటు వైపు చూసిన నీరు నిండతం తో బందరు వాస్తవ్యలు ఏ రాజకయ నాయకులు వచ్చిన బందరులో ఎన్ని పార్టీల అధికారాలు మారిన బందరు లో ఉన్న ప్రధాన సమస్య డ్రైనేజ్ సమస్య ఈ సమస్య తీరడంలేదు అని కనీసం ఎవరు పట్టిచుకునే వారే లేరు అని,ఎన్నిక ముందు అందరూ చేసిన వాగ్ధనాలు ఎన్నికల వరకే అని తరువాత అసలు పట్టిచునే నాధుడే లేరని మచిలీపట్నం స్థానికులు మండిపడుతున్నారు .

ఎంత మంది నాయకులు మారిన ఇంకా బందరు పరిస్థితి ఇలానే ఉంటుంది అని కొందరు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా పేరులో అంబేడ్కర్ ను విస్మరించిన అధికారులు.. అధికారుల తీరుపై అసహనం..




అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వ నిర్ణయాన్ని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులుది. అయితే అధికారులే బాధ్యతను మరిచి బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం విమర్శల పాలవుతోంది.. అమలాపురంలో గురువారం నిర్వహించిన మూడో విడత వైయస్సార్ చేయూత పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బ్యానర్లలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి జోగి రమేష్ స్వాగత ఫ్లెక్సీలో ఆయన పదవిని, నిర్వహిస్తున్న శాఖను నిర్దేశిస్తూ రాసిన లైన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదులు కోనసీమ జిల్లా అని మాత్రమే పేర్కొనడంతో అధికారుల నిర్లక్ష్యంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలోని జిల్లాకు పెట్టిన పేరులో అంబేద్కర్ పేరుని విస్మరించడంపై మండిపడుతున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణను పర్యవేక్షించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

### 100 మందికి ఉచితంగా ఈసీజీ,ఎకో పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ



చీరాల, సెప్టెంబర్ 29, ప్రజాపాలన : నిరంతరం చేపట్టే సామాజిక సేవా కార్యక్రమా లలో భాగంగా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారి ఆధ్వర్యం లో, నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ సామాజికభవనం నందు, ప్రేమ హాస్పిటల్ అధినేత, ప్రముఖ హృద్రోగనిపుణులు డా.ఐ.బాబూరావు సారధ్యంలో, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుభాషిణి పర్యవేక్షణలో, ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 100 మంది కి ఈసీజీ తీసి, అన్ని పరీక్షలు చేసి, వారం రోజులకు సరిపడేలా, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డా.బాబూరావు మాట్లా డుతూ, వైట్ రైస్,వైట్ షుగర్,వైట్ సాల్ట్, నూనె తగ్గించి వాడమన్నారు. ప్రతి రోజు ఒక అరగంట తప్పక వ్యాయామం చేయాలని,గుండె నొప్పి వస్తే అశ్రద్ధ చేయ కుండా, వెంటనే డాక్టర్ ని సంప్రదించాల ని సూచించారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలు గకుండా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారు తగిన ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షు లు, ప్రముఖ హృద్రోగ నిపుణులు డా.ఐ.బాబూ రావు, సి.హెచ్. బాలవెంకటేశ్వరరావు, జి.వై.ప్రసాద్, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, శ్రీరాం రమేష్ బాబు, పి.శివాంజనేయ ప్రసాద్, టి.లక్ష్మీ ప్రతాప్, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ సుభా షిణి, జి.లలితకుమారి,రోటరీ ప్రతినిధులు, రోగులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కింద జిల్లాలో లక్ష్యానికి మించి 48.56 లక్షల పనిదినాలు కల్పించాం

### గడప గడపలో ముఖ్యమైన పనులు గుర్తించి నెలలోగా గ్రౌండింగ్ చేయాలి: కలెక్టర్




మచిలీపట్నం కలక్టరేట్ : సెప్టెంబర్ 29 ప్రజాపాలన :జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి అమరావతి సచివాలయం నుండి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి గడపగడపకు మన ప్రభుత్వం, ఈ-క్రాప్ బుకింగ్, ఉపాధిహామీ, గృహనిర్మాణం, జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతులుకల్పన, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణ పురోగతి, జగనన్న శాశ్వత భూహక్కు మరియుభూరక్ష, స్పందన అర్జీలు, జాతీయ రహదారుల కోసం భూసేకరణ అంశాలపై కలెక్టర్లతో జిల్లాల వారీగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొని అజెండా అంశాలకు సంబంధించి జిల్లా ప్రగతివివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు, అధికారులకుదృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కారానికి ఆయా అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిఆదేశానుసారం వాటిల్లో ముఖ్యమైన పనులు గుర్తించి అక్టోబర్ 5 లోగా పనులు మంజూరుకు చర్యలు తీసుకొని అక్టోబర్నెలాఖరులోగా మంజూరు చేసిన పనులు గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ కిందకృష్ణాజిల్లాలో 30 లక్షల పనిదినాలు కల్పన లక్ష్యానికి గాను లక్ష్యానికి మించి ఇప్పటి దాకా 48.56 లక్షల పనిదినాలుకల్పించి రోజుకు సరాసరి 235 రూపాయల వేతనం కల్పించడం జరిగిందన్నారు.జిల్లాలో 387 గ్రామ సచివాలయ భవనాలు మంజూరు కాగా 176 పూర్తయ్యాయని, ఆర్ బీకే భవనాలు 380మంజూరు కాగా 89 పూర్తి, వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్స్ 281 మంజూరు కాగా 52 పూర్తికాగా, మిగతావి వివిధ నిర్మాణదశల్లో ఉన్నాయని, ఇవన్నీ డిసెంబర్ ఆఖరి నాటికి పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇప్పటి వరకు ప్రారంభించని భవనాలపైదృష్టి సారించాలని, వచ్చే సమీక్షా సమావేశానికి అన్ని నిర్మాణాలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లుతెలిపారు.వ్యవసాయానికి సంబంధించి ప్రస్తుత ఖరీఫ్ లో ఈ-క్రాప్ బుకింగ్ జిల్లాలో 2 లక్షల మంది రైతులకు సంబంధించి4.14 లక్షల ఎకరాల పంట ఈ-క్రాప్ లో నమోదు చేసి జిల్లాలో 94 శాతం పూర్తయిందన్నారు. ఈ-క్రాప్ నమోదులోమొదటి దశ ఫోటోలు తీసి అప్లోడ్ చేయడం రేపటి లోగా పూర్తికావాలన్నారు.గృహనిర్మాణం వేగవంతం చేయాలని జగనన్న లేఅవుట్ల మెరక పనులు సత్వరమే పూర్తిచేసి గృహనిర్మాణాలుప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీలలో విద్యుత్, డ్రైనేజి, తాగునీరు సౌకర్యాలు కల్పనతో పాటుస్వాగత ముఖద్వారాలు కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో గృహాలు మంజూరైనలబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల స్థలాల మంజూరుకు సంబంధించి 90రోజులలో అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఇళ్ల పట్టా మంజూరైన లబ్దిదారుల్లో ఎవరైనా మరణించిన వారివి,అనర్హులుగా గుర్తించిన వారిని అర్హలకు కేటాయించవచ్చన్నారు. పూర్తయిన గృహాలకు ఒకే వర్ణంలో పెయింటింగ్ జరిగేలాచూడాలన్నారు.వీడియోకాన్ఫరెన్సో జిల్లా ఎస్పీ పి.జాషువా, జాయింట్ కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల, సిపిఓ శ్రీలత,డ్వామా పీడీ జివి.సూర్యనారాయణ, హౌసింగ్ పిడీ ఇన్చార్జి శ్రీధర్, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, డిఆర్ డిఏ పీడి పిఎస్ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోకనకొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండల కేంద్రం అయిన గోకనకొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకొని వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధి ని ప్రజలకు వివరిస్తూ, అలాగే గ్రామంలోని ప్రజలకు ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కోర వీరాంజనేయులు కుమార్తె పుష్పాలంకరణ ఫంక్షన్ లో పాల్గొన్న నియోజకవర్గం మాల మహానాడు కమిటీ



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం గ్రామంలోని కోర వీరాంజనేయులు కుమార్తె పుష్పాలంకరణ ఫంక్షన్ లో పాల్గొన్న మాల మహానాడు పార్లమెంట్ అధికార ప్రతినిధి కోండ్రు విజయ్, వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి పాల్, గౌరవ అధ్యక్షులు కొమ్మ తోటి కృపయ్య, శావల్యాపురం మండల అధ్యక్షుడు మాలప్రోలు ప్రకాష్, యూత్ అధ్యక్షులు మాల ప్రోలు దాసు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది.

# అపోహాలు వద్దు.., చీరాల టిడిపి ఎమ్మెల్యే కొండయ్య మాత్రమే

**స్పష్టం చేసిన చంద్రబాబు**

**కష్ట కాలంలో చీరాల ఇన్చార్జిగా కొండయ్య వచ్చారు**

**కొండయ్య పనితీరు ఎంతో బాగుంది**

**తెలుగుదేశం పార్టీ గత వైభవాన్ని సంతరించుకుంటుంది**

**రాబోయే ఎన్నికలలో చీరాలలో గెలిచేది తెలుగుదేశం పార్టీ యే**

**పార్టీ బలోపేతం అవటం చూసి ఓర్వలేక అపోహాలు సృష్టిస్తున్నారు**

**టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే ప్రత్యర్థుల లక్ష్యం**

**పుకార్లు పట్టించుకోవద్దు ఇన్చార్జి కాబోయే ఎమ్మెల్యే కొండయ్య మాత్రమే**

**ఎప్పటిలాగే నాయకులు సమిష్టిగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి**



చీరాల, సెప్టెంబర్ 29, ప్రజాపాలన : అపోహాలు వద్దు.., చీరాల టిడిపి ఇంచార్జి అయినా, కాబోయే టిడిపి ఎమ్మెల్యే యం.యం.కొండయ్య మాత్రమే నని, స్పష్టం చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం కొండయ్య తోపాటు చేరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో, చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ మాటను గౌరవించి, కష్ట కాలంలో చీరాల ఇన్చార్జిగా కొండయ్య వచ్చారు.., అతి తక్కువ కాలంలోనే పార్టీని తిరిగి పూర్వ వైభవానికి తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు నిర్వహణలో, కొండయ్య పనితీరు ఎంతో బాగుంది...,తెలుగుదేశం పార్టీ గత వైభవాన్ని సంతరించుకుంటుంది.., రాబోయే ఎన్నికలలో చీరాల లో గెలిచేది తెలుగుదేశం పార్టీ యే.., పార్టీ బలోపేతం అవటం చూసి ఓర్వలేక అపోహాలు సృష్టిస్తున్నారు.., టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే ప్రత్యర్థుల లక్ష్యం.., పుకార్లు పట్టించుకోవద్దు, ఇన్చార్జి అయినా, కాబోయే ఎమ్మెల్యే అయినా అది కొండయ్య మాత్రమే.., ఎప్పు టిలాగే నాయకులు సమిష్టిగా పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని, చంద్రబాబు చీరాలనాయుకులకు పిలుపు నిచ్చారు. పలువురు టిడిపి నాయకులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ, తెలుగుదేశం పార్టీ బలపడింది గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలిసే, ప్రత్యర్థులు ఉద్దేశపూర్వకం గా టిడిపి శ్రేణులలో, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నారని, వాటినే నమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా వచ్చినా వారు కొండయ్య నాయకత్వం కిందే పని చేయాల్సి వస్తుందన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీకి కంచు కోట లాంటిదని, ఈసారి గెలవడం కచ్చితంగా ఖాయమని, కానీ అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు, పార్టీ శ్రేణులు కృషిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**అంబరాన్నంటిన సంబరాలు**

తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి అయినా,కాబోయే ఎమ్మెల్యే అయినా, మద్దులూరి మాల కొండయ్య (యం.యం.కొండయ్య) మాత్రమేనని, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు స్పష్టం చేయడంతో, చీరాల నియోజకవర్గ పరిధిలోని చీరాల,వేటపాలెం మండలాలలో టిడిపి నాయకులసంబరాలు అంబరాన్ని అంటాయి. స్వీట్లు పంచుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కచ్చితంగా అత్యధికమెజార్టీతో గెలిపించి, చీరాలను చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని, ఈ సందర్భంగా టిడిపి నేతలు ప్రకటించారు. ఆయా సంబరాల వేడుకలలో చీరాల నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు, మహిళా నాయకురాళు ,, తెలుగు యువత నాయుకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వినుకొండ మండలం భారతపురం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి చేయూత



వినుకొండ సెప్టెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి):పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు స్థాపించిన శివశక్తి లీల అంజలి ఫౌండేషన్ ఆధ్వర్యంలోవినుకొండ మండలం భారత పురం గ్రామంలో నిన్న రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన వీరబోయిన పత్తి వెంకటేశ్వర్లు నివాస గృహం అగ్ని కి ఆహుతి అయింది. ప్రమాదంలో వెంకటేశ్వర్లు ఇంట్లో ఉన్న సామానులు,నగదు అగ్నికి ఆహుతి అయిపోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం. సమాచారాన్ని తెలుసుకున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు బాధితులకు బియ్యం బట్టలు, వంట సామాగ్రి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. సందర్భంగా జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పి అలాగే ప్రభుత్వం తరపున వారికి త్వరితగతిన సహాయం అందజేయాలని ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వమే ఇల్లు కట్టించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో యాదగిరి రామయ్య, చల్లా ప్రసాద్, యర్రంరెడ్డి అంజి రెడ్డి, శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ రమణరావు పాల్గొన్నారు.

# దివ్యాంగులు మరియు వృద్ధుల కోసం సేవలు చేస్తున్న ప్రత్యేక పోలీస్ బృందాన్ని కొనియాడుతున్న భక్తులు

విజయవాడప్రజాపాలన ప్రతినిధి: నగరంలో జరుగుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా మహోత్సవాలలో మొదటి రోజు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వృద్దులు మరియు దివ్యాంగులు పడిన ఇబ్బందులను గమనించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. వారి కోసం వీల్ చైర్లను ఏర్పాటు చేయించడం జరిగింది. అంతే కాకుండా నగర పోలీస్ కమీషనర్ దసరా మహోత్సవాలకు వచ్చిన వృద్ధులు మరియు దివ్యాంగులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశం తో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, వారితో నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనం









కోసం వచ్చిన వృద్ధులు మరియు వికలాంగులకు సేవ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా వారికి సహకరించాలని, ప్రేమ పూర్వకంగా నడుచుకోవాలని ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో వృద్ధులు మరియు దివ్యాంగులు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలిస్ బృందం వారు మాట్లాడుతూ దసరా మహోత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుండి ఎన్నో ప్రయాసలు పడి అమ్మవారి దర్శనార్ధం వచ్చిన వృద్ధులు మరియు దివ్యాంగులకు అమ్మవారి దర్శన సమయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఆనందోత్సాహాల మధ్య అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా చూడాలి అని ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ తెలియచేసినారు. మేము నిర్వహిస్తున్న విధులలో వృద్ధులు, దివ్యాంగులు పొందిన అనుభూతి మాకు వివరిస్తుంటే ఎంతో సంతోషంగా వుంది అని తెలియచేసినారు. మమ్మల్ని అమ్మవారి దసరా మహోత్సవాలలో భాగంగా వృద్ధులు మరియు దివ్యాంగులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాము అని చెప్పినారు. నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకించి వృద్ధులు మరియు దివ్యాంగులు కోసం చేసిన ఏర్పాట్లపై మరియు ప్రత్యేక పోలీస్ బృందం వారు చేసే సేవను చూసి దర్శనానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేసినారు.

# సొంత ఇంటి కల సాకారం చేసుకోండి..

గొల్లప్రోలు,ప్రజాపాలన ప్రతినిధి: : నిరుపేదలైన ఇళ్ల పట్టాపొందిన ప్రతీ లబ్ధిదారుడు సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని గొల్లప్రోలు జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు పేర్కొన్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని స్త్రీ శక్తి భవనంలో హౌసింగ్ పట్టాలు పొందిన లబ్ధిదారులతో గృహ నిర్మాణం చేపట్టడానికి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మొదటి దశలో వైఎస్సార్ జగనన్న కాలనీ కు సంబందించి 119 మంది ఇళ్ళు నిర్మించుకోవడానికి అనుమతులు మంజూరు అయ్యాయని ఎంపీడీఓ శర్మ తెలిపారు. పునాది వరకు నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరం అయిన మెటీరియల్ అందచేస్తామన్నారు. అనంతరం జడ్పీటీసీ నాగ లోవరాజు మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్టంలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ 31లక్షలు మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. దశలు వారీగా ఇళ్ల నిర్మాణానికి లోన్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే లోనుతో పాటు స్వయం సహాయక సంఘ సభ్యులకు అదనంగా బ్యాంకు నుంచి రుణాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కాలనీలో విద్యుత్,నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. త్వరలో అప్రోచ్ రోడ్, ఇంటర్నల్ రోడ్ వేయడం జరుతునందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు అరిగెల రామయ్యదొర, సర్పంచ్ దొండపాటి లోవతల్లి, హౌసింగ్ ఏఈ ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



## అంతరాలయ దర్శనం ఇవ్వను..ఏమి చేసుకుంటారో చేసుకోండన్న దుర్గగుడి ఈవో



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో అంతరాలయం దర్శనం విషయంలో ఆలయ అధికారుల తీరుపై ఉభయదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.3000 పెట్టి టిక్కెట్ కొంటే అంతరాలయ దర్శనం ఇవ్వడం లేదంటూ భక్తులు మండిపడుతున్నారు. ఈ విషయంపై ఈవో భ్రమరాంబను ఉభయదాతలు నిలదీశారు. అయితే వారికి నచ్చజెప్పాల్సిన ఈవో..."ఉభయదాతలు దండం పెడుతూ.. నేను అంతరాలయ దర్శనం ఇవ్వను ఏమి చేసుకుంటారో చేసుకోండి. నాతో గొడవ పడితే మీ మీద పోలీస్ కంప్లైంట్ ఇస్తాను"హొఅంటూ హెచ్చరించారు. మీడియా జరిగిన దాన్ని వీడియో తీస్తుండగా ''మీకు వీడియోలు తీయడం సరదానా"హొఅంటూ ఈవో దురుసుగా ప్రవర్తించారు. మరోవైపు పోలీసులు, వారి కుటుంబలకు అంతరాలయ దర్శనానికి అనుమతివ్వడంతో ఉభయదాతలు ఈవోతో గొడవకు ది. వారిని పంపి రూ.3000 టికెట్ కొన్న మమ్మల్ని ఎందుకు పంపారు అని ఈవోతో వాగ్వాదానికి ది. ప్రతి ఏడాది ఉభయ దాతలకు అంతరాలయ దర్శనం, గోత్రనామాలను చదివి, పాదుకలు ఇచ్చి పెట్టి , ఆశీర్వచనం అందించడం జరుగుతుంది. అయితే ఉభయదాతల విషయంలో ఈవో తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మహానేత పుత్సల సత్యనారాయణ 27వ వర్ధంతి




యు. కొత్తపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: స్వతంత్ర సమరయోధులు మార్కెట్ మేధావి, అఖిల భారత చేనేత ఉద్యమ పితామహులు, మాజీ శాసనసభ్యులు అయినటువంటి పుత్సల సత్యనారాయణ 27 వ వర్ధంతి సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి , చేనేత నాయకులు ఆదిమూలం గంగాధర ఆధ్వర్యంలో పుత్సల సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్వతంత్ర సమరయోధులు అని, మాజీ శాసనసభ్యులు అని, అఖిల భారత చేనేత నాయకులు అని అటువంటి వ్యక్తి మన చేనేత కార్మికులు లో ఉండడం మనందరి అదృష్టమని ఆదిమూలం గంగాధర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయుడు చేనేత నాయకుడు కాకి గోవిందరావు, చేనేత మండల నాయకులు పొన్నగంటి వీరబాబు, ఈనుమూర్తి మల్లీ, రాజా పంతుల సత్తిబాబు, సినీనటులు పండు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి వెల్లంపల్లి..



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం గురువారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రులు సందర్భంగా నాలుగో రోజు శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరణ లో ఉన్న బెజవాడ దుర్గమ్మ దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ మాజీ మంత్రివర్యులు .వెల్లంపల్లి శ్రీనివాస రావు వారి కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు అనేక సంవత్సరాలుగా జరుగుచున్నవని ప్రతి ఏటా అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తిశ్రద్ధలతో విచ్చేస్తారని. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ దసరా శరన్నవరాత్రుల్లో చిన్న చిట్కా లోపాలు సాధ్యమేని దేవస్థానం పై ఉన్నటువంటి సంబంధిత అధికారులు వాళ్ల దృష్టికి వెళ్లినటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కష్టసుఖాలనుతెలుసుకునేందుకు నిరంతరం పనిచేసే నాయకుడని జగనన్న పాలనలో అన్ని శుభకార్యాలు సజీవుగా జరుగుతాయని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీను అన్నారు. ఎమ్మెల్యే తో పాటు వెల్లంపల్లి ఫౌండేషన్ చైర్మన్ సాయి అశ్విత. .చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు.కె విద్యాధరరావు ..ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షుడు కొండపల్లి బుజ్జి ..మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## ఇతర పార్టీ వాళ్ళ బ్యానర్లు అర్ధరాత్రి తొలగించినంత మాత్రాన.. మరోసారి రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మే రోజులు పోయాయి: పోతిన మహేష్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గంలో అర్ధరాత్రి పూట సుమారు పదిమందికి పైగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు వచ్చి కేవలం జనసేన పార్టీకి సంబంధించినటువంటి బ్యానర్స్ ను మాత్రమే తొలగిస్తున్నారు. గతంలో ఇదేమిటని ప్రశ్నించినందుకు అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేశారు. అక్రమ నిర్మాణాలను. తొలగించేందుకు విఎంసి అధికారులకు శ్రద్ధ ఉండదు గాని జనసేన బ్యానర్లు తొలగించేందుకు అర్ధరాత్రి కూడా పనిచేస్తారు. ఇదేం వివక్షో విజయవాడ మున్సిపల్ కమిషనర్. సమాధానం చెప్పాలి. ఈ అన్యాయంపై గురువారం నాడు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడించే వాళ్ళమే దసరా ఉత్సవాలని. విరమించుకున్నాం అమ్మవారి భక్తులకు ఇబ్బంది కలగకూడదని. వైసిపి వారికి ఒక న్యాయం జనసేన వారికి ఇంకొక న్యాయమా ఇదేం పద్ధతి కమిషనర్. . జనసేన పార్టీ పోతిన మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ మీరు తీసుకున్న ఈ అర్ధరాత్రి ప్రతిపక్షాల బ్యానర్ తీస్తున్న నిర్ణయాలు తో పాటు అన్ని పార్టీ బ్యానర్లు తొలగించాలని ఆదేశాలు మీ సిబ్బంది చెప్పండి. అలాగే విజయవాడ నగరంలో పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న బిల్డింగులపై తగిన చర్యలు తీసుకోండి. ..కానీ కొంతమంది పార్టీ కార్యకర్తలు వేల రూపాయల కష్టపడి డబ్బుతో చిన్న చిట్కా కట్టిన బ్యానర్లు తొలగించేత్తది మాత్రాన మా పార్టీలకు నష్టమేమీ లేదు రాష్ట్ర ప్రజలు బ్యానర్లు చూసి ఓట్లు వేసే రోజులు పోయాయి కష్టాలు తొలగే రోజులు రావాలని కోరుకుంటున్నారు అప్పుడు మా బ్యానర్లు లేకపోయినా ఇతర పార్టీ వాళ్ళ బ్యానర్లు 100 కట్టుకున్న ప్రజల తీర్పు తప్పకుండా వాళ్లకు గుణపాఠం చెబుతారు అని.. రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మే రోజులు లేవని.. జనసేన పార్టీ అధికార ప్రతినిధి మహేష్ అన్నాడు



## దసరా మహోత్సవాల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, మరియు నగర పోలీస్ కమీషనర్





విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ది.26.09.2022వ తేదీ నుండి ది.05.10. 2022వ తేదీ వరకు విజయవాడ నగరంలో జరుగుతున్న దసరా మహోత్సవాల భద్రత ఏర్పాట్లను ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు ఐ.ఏ.ఎస్., మరియు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ మరియు నగర పోలీస్ కమీషనర్లు కలిసి శ్రీ కనకదుర్గా అమ్మవారి టెంపుల్ క్యూలైన్ లను తనిఖీ చేసి భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతరాలయం లో విధులు నిర్వహించు అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుని పటిష్ట బందోబస్త్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. డిల్లీ రావు ఐ.ఏ.ఎస్., మరియు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.లతో పాటు, డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి ఐ.పి.ఎస్., ఇన్ ఛార్జ్ డి.సి.పి. కొల్లి శ్రీనివాస్ , అడ్మిన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. పి.వెంకట రత్నం , ఎస్.బి.ఏ.డి.సి.పి. సి.హెచ్.లక్ష్మీపతి , ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదోడి, కార్మికుల, కూలీల, ఉసురు తగలడం ఖాయం

### జనసేనపార్టీ నాయకులు ఆదాడ మోహనరావు




విజయనగరం,ప్రజాపాలన ప్రతినిధి: : జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించిన నాయకులుజనంలోకి జనసేన కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మరియు విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) గురువారం కంటోన్మెంట్ గణేష్ కోవెల కూడలిలో నిర్వచించారు. ముందుగా భవన నిర్మాణ కార్మికులకు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలపక్షాన నిలబడి చేస్తున్న ప్రజాసేవ వివరాలతో కూడిన కరపత్రాలు, జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలతో కూడియున్న కరపత్రాలను పంచిపెట్టారు. ఈసందర్భంగా నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి అందలమెక్కి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజానీకానికి రోడ్డున పడేసారాని, ఆఖరికి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక, ఉత్తరాంధ్ర నుంచి పొరుగురాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని, ఖచ్చితంగా రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల ఉసురు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగులుతుందని దుయ్యబట్టారు. గతప్రభుత్వాల పనితీరును చూసారు గనుక, ఓడిపోయినా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రకలపక్షాన నిలబడి అన్నివిధాల సహాయం చేస్తున్న పవన్ కళ్యాణ్ కు ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారుకార్యక్రమంలో జనసేన నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, పార్టీ యువ నాయకులు లోపింటి కళ్యాణ్, సీరకుమార్, పత్రి సాయి, బంగార్రాజు, భాస్కర రావు పాల్గొన్నారు.

## కేబిఎన్ కాలేజీ విద్యార్థులకు అభినందన



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఇంద్రకీలాద్రిపై దేవి శరన్నవరాత్రులు దసరా ఉత్సవాల సందర్భంగా. తొమ్మిది రోజులపాటు. కేబీఎన్ కాలేజీ విద్యార్థులు వికలాంగులకు. వృద్ధులకు. స్వచ్ఛందంగా సేవ సర్వీస్ చేసేందుకు వచ్చిన మంచి మానవత్వంతో చేస్తున్న మీ సర్వీస్ ను చేసిన వాళ్లను అభినందించి ప్రోత్సహిస్తున్న విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు..



# 'గాడ్ ఫాదర్'లో ఏం మారింది?



మెగాస్టార్ చిరంజీవి మూవీ 'గాడ్ ఫాదర్' విడుదలకు ఇంకో వారం కూడా సమయం లేదు. విడుదల ముంగిట ప్రమోషన్ల విషయంలో చిత్ర బృందం కొంత వెనుకబడి ఉన్న మాట వాస్తవం. ఐతే రిలీజ్ వీక్లోకి అడుగు పెట్టేసరికి చిత్ర బృందం కొంచెం స్పీడు పెంచింది. అనంతపురంలో ప్రి రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి.. అక్కడే ట్రైలర్ లాంచ్ చేసింది.బుధవారం సాయంత్రం విడుదలైన 'గాడ్ ఫాదర్' మాస్ ప్రేక్షకులను బాగానే ఆకర్షిస్తోంది. ఇందులో చిరు లుక్స్ స్క్రీన్ ప్రెజెన్స్ డైలాగ్స్ అన్నీ కూడా అభిమానులను అలరించేలా ఉన్నాయి.ఇక ట్రైలర్ లాంచ్ తర్వాత అందరూ ఈ చిత్రాన్ని 'లూసిఫర్'తో పోల్చి చూడడం మొదలుపెట్టారు. ఈ మలయాళ సినిమా అమేజాన్ ప్రైంలో తెలుగులో కూడా అందుబాటులో ఉండడం ఇది మన ప్రేక్షకుల అభిరుచికి తగ్గ మాస్ మసాలా సినిమా కావడంతో మన వాళు బాగానే చూశారు.ట్రైలర్ను బట్టి చూస్తే మాతృకతో పోలిస్తే కొన్ని మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 'లూసిఫర్'లో ఉన్న హీరో కజిన్ ఫారిన్ నుంచి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించే టొవినో థామస్ పాత్ర ఇందులో లేదు. దాన్ని పూర్తిగా లేపేసినట్లున్నారు. దాని స్థానంలో మాతృకలో జస్ట్ హౌస్ వైఫ్ లాగా ఉండే మంజు వారియర్ పాత్రలో నయనతారను ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టినట్లున్నారు.ఇంతకుముందు రిలీజ్ చేసిన టీజర్ను బట్టి అందరూ సత్యదేవ్ టొవినో పాత్రలో నటిస్తున్నాడని అనుకున్నారు. కానీ అతణ్ని వివేక్ ఒబెరాయ్ స్థానంలో విలన్ పాత్రలో చూపించబోతున్నారని స్పష్టమైంది. కాకపోతే మాతృకతో పోలిస్తే అతడి పాత్రలోనూ కొన్ని మార్పులు చేర్పులు ఉన్నట్లు స్పష్టమవుతోంది. ముందు నుంచి అనుకున్నట్లే సల్మాన్ ఒరిజినల్లో పృథ్వీరాజ్ చేసిన క్యామియో రోల్లో కనిపించనున్నాడు. చిరంజీవి పాత్రకు సంబంధించి పెద్దగా మార్పులేమీ కనిపించడం లేదు. ఆయన పాత్రను అభిమానుల అభిరుచికి తగ్గట్లు ఇంకొంచెం మాసీగా మార్చినట్లున్నారు.

# స్పానిష్ చిత్రం స్ఫూర్తితో బరిలోకి అమీర్ ఖాన్!



బాలీవుడ్ మిస్టర్ పర్ పెక్ట్ నిస్ట్ అమీర్ ఖాన్ ని 'లాల్ సింగ్ చడ్డా' ఎంతగా నిరాశ పరిచిందో చెప్పాల్సిన పనిలేదు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో పూర్తిగా విఫలమైంది. దీనికి కారణాలు అనేకం. కానీ అమీర్ మాత్రం బాగా మనస్తాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల పాటు ముంబై విడిచిపెట్టాలని నిర్ణయించుకుని అమెరికాకు వెళ్లిపోయారు.'లాల్ సింగ్ చడ్డా' చేదు జ్ఞాపకాల నుంచి వీలైనంత త్వరగా బయటపడాలని అమీర్ అమెరికా ట్రిప్ వేసారు. ప్రస్తుతం అయన అక్కడే సేద తీరుతున్నారు. మరోవైపు అమీర్ తదుపరి ఏ సినిమా చేస్తారు? అన్న వార్తలు నెట్టింట జోరుగా వైరల్ అవుతున్నాయి. అమీర్ సాబ్ హిట్ తో ముందుకు రావాలంటూ అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజా ప్రాజెక్ట్ కి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందింది. స్పానిష్ చిత్రం 'క్యాంపియోన్స్' ఆధారంగా అమీర్ తదుపరి సినిమా ఉంటుందని తెలుస్తోంది. ఆ సినిమా స్ఫూర్తితో అమీర్ కొత్త సినిమా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి ఈ సినిమా పూర్వ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. ఇప్పుడవి దాదాపు ఓ కొలిక్కి వచ్చాయి.ఈ చిత్రానికి 'శుభ్ మంగళ్ సావధాన్' దర్శకుడు ఆర్.ఎస్ ప్రసన్న తెరకెక్కించనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో సినిమా ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆరు నెలల్లోనే షూటింగ్ పూర్తిచేయాలన్నది ప్లాన్ గా చెబుతున్నారు.ఇందులో అమీర్ ఖాన్ పొగరబోతు బాస్కెట్ బాల్ కోచ్ గా పాత్రలో కనిపించనున్నారుట.ఆ పాత్ర ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని సమాచారం. మాతృకకు మించి మరింత శక్తివంతం గా పాత్రని డిజైన్ చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో అమీర్ కి జోడీగా అనుష్క శర్మ నటిస్తుందని సమాచారం.

# నాని మాస్ ప్రాజెక్ట్ "దసరా" నుంచి సాలిడ్ అనౌన్సమెంట్.!

నాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మోస్ట్ అవైటెడ్ చిత్రం "దసరా" కోసం అందరికీ తెలిసిందే. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఇది ఒక పాన్ ఇండియా సినిమా కాగా నాని నుంచి ఇది ఒక బిగ్గెస్ట్ మాస్ సినిమా కూడా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక అభిమానులు అయితే ఈ దసరా సినిమా సందర్భంగా ఓ సాలిడ్ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుండగా నాని అయితే ఆ మాస్ అనౌన్స్మెంట్ ని తాను అందించాడు. ఒక ఇంట్రెస్టింగ్ ప్రమోషనల్ సాంగ్ తో అయితే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ పై అప్డేట్ ని అందించారు. ధూమ్ ధామ్ దోస్తానా అంటూ సాగే ఈ మాస్ ఫస్ట్ సాంగ్ ని మేకర్స్ ఈ దశా కానుకగా రిలీజ్ చేస్తున్నట్టు ఇప్పుడు అనౌన్స్ చేశారు. మరి సంతోష్ నారాయణన్ అందించిన ఈ క్రేజీ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో అయితే నాని సరసన మరోసారి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా ఎస్ ఎల్ వి సినిమాస్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.




# అల్లరోడి మారేడుమిల్లి ట్రిప్ డేట్ ఫిక్స్



అల్లరి నరేష్ కామెడీ సినిమాల నుండి సీరియస్ సినిమాల వైపు అడుగులు వేస్తున్నాడు. నాందితో అల్లరి నరేష్ కొత్త ప్రయాణం మొదలు అయ్యింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో అదే తరహా లో మరిన్ని సినిమాలు చేయాలని.. కామెడీ సినిమాలకు కాస్త బ్రేక్ ఇవ్వాలనే నిర్ణయానికి అల్లరి నరేష్ వచ్చాడు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్.ఇటీవలే అల్లరి నరేష్ హీరోగా ఇట్లు మారేడుమిల్లి ప్రజానికం అనే సినిమాను ప్రకటించిన విషయం తెల్సిందే. విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతున్నట్లుగా కూడా చిత్ర యూనిట్ సభ్యులు ప్రకటించారు.ఈ సినిమాకు ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితమే ప్రకటించిన ఈ సినిమా అప్పుడే విడుదలకు సిద్ధం అయ్యింది. విడుదల తేదీ కూడా ప్రకటించారు.చిత్ర యూనిట్ సభ్యులు ఈ సినిమా ను నవంబర్ 11వ తారీకున విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించడంతో పాటు పోస్టర్ ని కూడా విడుదల చేయడం జరిగింది. చాలా స్పీడ్ గా షూటింగ్ పూర్తి అయిన ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది.ఇక ఈ సినిమాలో వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. అల్లరి నరేష్ కు జోడీగా ఆనంది హీరోయిన్ గా నటించింది. ప్రవీణ్ సంపత్ రాజ్ లు కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు.జీ స్టూడియోస్ మరియు హాస్య మూవీస్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు సంగీతాన్ని శ్రీ చరణ్ పాకాల అందిస్తున్నారు. ఈ సినిమాతో అల్లరి నరేష్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటాడేమో చూడాలి.

# బాలీవుడ్ అటెన్షన్ కోసం రష్మిక పాట్లు!



కూర్గ్ బ్యూటీ రష్మిక అలియా క్రష్మిక భారీ ఆశలతోనే బాలీవుడ్ కి ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో ఆడతా పాడతా ఎంట్రీ ఇచ్చినా? బాలీవుడ్ ని మాత్రం ఆరంభమే అదరగొట్టాలని సీరియస్ ప్రణాళికలతో ముందుకు కదులుతోంది. సినిమాలకంటే ముందే బాలీవుడ్ ఆడియన్స్ ని బుట్టలో వేసుకోవాలని అమ్మడు చేయని ప్రయత్నమంటూ లేదు.అవార్డు వేడుకల్లో డిజైన్ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. స్కిన్ షో...క్లేవేజ్..థైషో అంటూ బాలీవుడ్ కి కనెక్ట్ అయ్యే ప్రయత్నం చేసింది. ఉత్తరాది ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు రూప లావణ్యంలో మార్పులు తీసుకొచ్చి మెప్పించే ప్రయత్నం చేసింది. ఇదంతా అమ్మడు హిందీ లో ఒక్క సినిమా కూడా చేయకముందే చేసేసింది. మరి ముంగిట సినిమా రిలీజ్ అవుతుందంటే? ఆ సినిమా ప్రచార కార్యక్రమాలుకు హాజరయ్యే ఛాన్స్ దొరికితే విడిచిపెడుతుందా? అన్ని బాధ్యతలు తానే భుజాన వేసుకుని మోసేయదు.అవును ఇప్పుడదే జరుగుతోంది. అమ్మడి బాలీవుడ్ డెబ్యూ మూవీ 'గుడ్ బై' త్వరలో రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా యూనిట్ ప్రచారం పనులు మొదలు పెట్టింది. ఇందులో బిగ్ బీ అమితాబచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనదే సినిమాలో ప్రధాన పాత్ర. సినిమాని ప్రమోట్ చేయాల్సిన బాధ్యత ఆయనకుంది. కానీ అమితాబ్ మాత్రం రెస్ట్ తీసుకుంటున్నారు.దీంతో ఆ బాధ్యతలు మొత్తం రష్మికనే తీసుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతోన్న నేపథ్యంలో ఏ ఈవెంట్ లో చూసిన రష్మిక కనిపిస్తుంది. సినిమా గురించి తనదైన శైలిలో చెప్పుకొస్తుంది. దర్శక-నిర్మాతల్ని సైతం పక్కనబెట్టేసి ఫోకస్ అవ్వాలని ప్రయత్నం చేస్తుంది. తనదైన శైలి ప్రచారంతో సినిమాతో పాటు..తనకు వ్యక్తిగత ప్రచారం దక్కుతోంది.ఇంత వరకూ ఏ తెలుగు సినిమాని అమ్మడు ఇంతలా ప్రమోట్ చేసింది లేదు. నిర్మాతలు ఆహ్వానం మేరకు కాదనలేక వెళ్లినా తన లిమిట్స్ కి లోబడే ప్రచారం చేసింది. కానీ గుడ్ బై సినిమా విషయంలో ఫరిదిని దాటి మరీ ప్రచారం చేస్తుందని మీడియా కథనాలు సైతం వెడెక్కిస్తున్నాయి. ఇది బాలీవుడ్ లో తొలి సినిమా అయినా..అమ్మడి ఖాతాలో ఇంకా మూడు..నాలుగు హిందీ సినిమాలున్నాయి.'మిషన్ మజ్ను'.. 'యానిమల్' చిత్రాలు సెట్స్లో ఉన్నాయి. అవి వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. మరో రెండు బాలీవుడ్ సినిమాల కోసం చర్చలు జరుపుతోంది.

# 12 ఏళ్ల తర్వాత మొగల్తూరికి ప్రభాస్!



రెబల్ స్టార్ కృష్ణంరాజు సంస్మరణ సభ స్వగ్రామమైన పశ్చిమగోదావరి జ్లి మొగల్తూరులో భారీగా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున అభిమానులు తరలి వస్తున్నారు. అందుకోసం ఏకంగా లక్షమందికి సరిపడ్డ వెజ్-నాన్ వెజ్ వంటకాలు వండిస్తున్నారు. ఆ ఏర్పాట్లను ఏడెకరాల మామిడి తోటలో చేస్తున్నట్లు తెలుస్తోంది.తాజాగా కొద్ది సేపటి క్రితమే డార్లింగ్ ప్రభాస్ కూడా అక్కడికి చేరుకున్నారు. దీంతో అభిమానులు ప్రవాహం వెల్లువలా మారింది. ప్రభాస్ ఇంటి వద్దకు చేరుకుని 'రెబల్ స్టార్'.. 'రెబల్ స్టార్' అంటూ నినాదాలు చేస్తున్నారు. అంతకు మందు ప్రభాస్ రాకను ఆహ్వానిస్తూ మొగల్తూరులో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రభాస్ మొగల్తూరుకు 12 ఏళ్ల తర్వాత వచ్చారు. 2010 లో తన తండ్రి సూర్య నారాయణరాజు మరణించిన సమయంలో సంతాప కార్యక్రమం కోసం మొగల్తూరులో వారం రోజుల పాటు ఉన్నారు. ఆ తర్వాత మళ్లీ మొగల్తూరు వెళ్లింది లేదు. మళ్లీ ఇంత కాలానికి 2022...సెప్టెంబర్ 29న వెళ్లడం విశేషం.ప్రస్తుతం ప్రభాస్ సలార్ షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సంస్మరణ సభ కోసమే రెండు రోజుల పాటు సమయం కేటాయించుకుని మొగల్తూరు కి వచ్చారు. ఈ రోజు కార్యక్రమం ముగియగానే డార్లింగ్ తిరిగి వెంటనే హైదరాబాద్ ప్రయాణం అయ్యే అవకాశం ఉంది. 'బాహుబలి' సినిమాతో ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయిన సంగతి తెలిసిందే.దేశ విదేశాల్లోనూ డార్లింగ్ కి భారీ అభిమానులున్నారు.

అంతటి స్టార్ మొగల్తూరులో ప్రత్యక్షమైతే సన్నివేశం ఎలా ఉంటుందో? చెప్పాల్సిన పనిలేదు. మొగల్తూరు సహా చుట్టు పక్క పల్లె..పట్టణాలు అన్ని డార్లింగ్ కోసం కదిలాయి. ఆయన్ని చూడటం కోసం అభిమానులు ఎగబడుతున్నారు. భారీ ఎత్తున బందోబస్త్ ఏర్పాటు చేసినా అదుపు చేయడం కష్టతరంగానే మారుతోందని త తెలుస్తోంది.


## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేద్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com